ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY




మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | సంపుటి: 28 సంచిక: 159
Tuesday 22 Septembar 2026 | Vol.No 28 Issue No .159
హైదరాబాద్ | Hyderabad
➪ పేజీలు: 12+12
➪ వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## షేక్ అహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి సంతాపం



హైదరాబాద్: యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఉపాధ్యక్షుడు, ప్రధానమంత్రి, దుబాయ్ పాలకుడు షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ సోదరుడు షేక్ అహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ మృతిపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. దుబాయ్ పోలీస్, పబ్లిక్ సెక్యూరిటీ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన అందించిన విశిష్ట ప్రజా సేవలను సీఎం మిగతా 2లో..

## ఉద్యమ కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక భరోసా

- మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షలు..
- కేదారి దంపతుల కుటుంబానికి రూ.10 లక్షల సాయం



హైదరాబాద్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో అదృశ్యమైన మండల రాజు కుటుంబానికి మానవతా దృక్పథంతో రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గొర్లవీడు గ్రామానికి చెందిన మండల సమ్మిరెడ్డి కుమారుడు మండల రాజు (34) 2013 జూన్ 20న తెలంగాణ ఉద్యమ సమయంలో అదృశ్యమయ్యారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రాజు అరెస్టై చర్లపల్లి కేంద్ర కారాగారంలో నిర్బంధించబడ్డారని, అనంతరం అదృశ్యమయ్యారని ఎమ్మెల్యే తన లేఖలో పేర్కొన్నారు. వృద్ధ తల్లిదండ్రులకు ఏకైక కుమారుడైన రాజు అదృశ్యం కావడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కోటా కింద మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించాలని కోరారు. దీంతో మండల సమ్మిరెడ్డికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు. మిగతా 2లో..

# పట్టణ పేదల సొంతింటి కలకు
# తొలి అడుగు

- ఇందిరమ్మ ఇండ్ల టవర్స్‌కు శంకుస్థాపన
- రాయదుర్గం మల్కం చెరువు సమీపంలో నిర్మాణ పనులకు శ్రీకారం
- పేదవాడి ఆత్మగౌరవమే ఇందిరమ్మ టవర్స్ లక్ష్యం
- పైరవీలకు తావులేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక
- వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే బోనాలు ఎత్తించేలా పనులు పూర్తి చేస్తాం
- ఖరీదైన ప్రాంతాల్లోనే పేదలకు సొంత ఇళ్లు.. ఉచిత రిజిస్ట్రేషన్‌తో హక్కులు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి





హైదరాబాద్, సెప్టెంబర్ 21 : హైదరాబాద్ మహానగరంలోని క్యూర్ పరిధిలో పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలోని మల్కం చెరువు సమీపంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా పట్టణ పేదలకు వారు నివసిస్తున్న ప్రాంతాలకు సాధ్యమైనంత దగ్గరలోనే సొంతింటిని అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేదలను నగరానికి దూరంగా తరలించడం కాకుండా, ఖరీదైన ప్రాంతాల్లోనే గౌరవంగా నివసించేలా ఇందిరమ్మ టవర్స్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. పేదవాడి సొంతింటి కలను కేవలం నాలుగు గోడలు, పైకప్పుతో పూర్తి చేయడం తమ ప్రభుత్వ లక్ష్యం కాదని, పేదవాడికి ఆత్మగౌరవంతో జీవించే చిరునామా ఇవ్వడమే లక్ష్యమని అన్నారు. హైదరాబాద్‌లో భూముల విలువ భారీగా మిగతా 2లో..

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

- విజిలెన్స్ బృందాలతో నిరంతరం తనిఖీలు, దాడులు
- శాఖలో నియామకాలు, పదోన్నతుల ప్రక్రియ వేగవంతం చేయాలి
- రాష్ట్ర ఆదాయాన్ని పెంచేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టాలి
- గనులు, భూగర్భ వనరుల శాఖపై సీఎస్ సమీక్ష



హైదరాబాద్, సెప్టెంబర్ 21 :ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖ పనితీరు, పరిపాలనా అంశాలు, ఆదాయ సమీకరణ, సిబ్బంది నియామకాలు, పదోన్నతులు తదితర అంశాలపై సీఎస్ సమగ్రంగా సమీక్షించారు. శాఖ పరిధిలోని ఖనిజ వనరుల సమర్థవంతమైన వినియోగం ద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల మిగతా 2లో..

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు మంచి స్పందన

- ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి మేరకు అక్టోబర్ 2 వరకు గడువు పొడిగింపు
- సమీక్షా సమావేశంలో నిర్ణయం



హైదరాబాద్, సెప్టెంబర్ 21 : బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో ఔత్సాహిక ఫిలిం మేకర్స్ విజ్ఞప్తి మేరకు పోటీలో పాల్గొనే గడువును అక్టోబర్ 2 వరకు పొడిగించారు. సోమవారం ఎఫ్‌డీసీ కార్యాలయంలో తెలంగాణ మిగతా 2లో..

## కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి

- కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు చేశారన్న జూపల్లి
- వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు
- జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన



హైదరాబాద్, సెప్టెంబర్ 21 : గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని మిగతా 2లో..



## రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

*రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్*

- బీఆర్ఎస్ నేతలను అక్రమంగా నిర్బంధించారని ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస మనస్తత్వమంటూ తీవ్ర విమర్శ
- అరెస్ట్ చేసిన వారిని విడుదల చేసి, నీళ్లు ఇవ్వాలని డిమాండ్

మిగతా 2లో..

## రైతులకు రూ. 813 కోట్ల చెల్లింపునకు ఉత్తమ్ గడువు

- భూసేకరణ పరిహారాన్ని యుద్ధ ప్రాతిపదికన పంపిణీ చేయాలని ఆదేశం
- నిధులు ఆలస్యం లేకుండా రైతులకు చేరేలా చూడాలని కలెక్టర్లకు సూచన
- ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసేందుకు భూసేకరణకు రూ. 6,000 కోట్లు సమకూర్చాలన్న సీఎం సంకల్పం
- రైతులకు అందే పరిహారం న్యాయబద్ధంగా, మానవీయ కోణంలో ఉండాలి



హైదరాబాద్, సెప్టెంబర్ 21 :నీటిపారుదల ప్రాజెక్టుల పనులు ఆగిపోయి ఉండగా, భూసేకరణ మరియు పునరావాస-పునఃస్థాపన (R&R) కోసం విడుదలైన నిధులు ప్రభుత్వ ఖాతాల్లోనే ఉండిపోవడం సరికాదని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఈ నిధులు ప్రభావిత రైతులకు యుద్ధ ప్రాతిపదికన చేరేలా చూడాలని ఆయన సోమవారం జిల్లా కలెక్టర్లు మరియు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భూసేకరణ మరియు పరిహార పంపిణీ పురోగతిని సమీక్షించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుమారు రూ. 813 కోట్ల నిధులు ఇంకా జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు మరియు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ల ఖాతాల్లోనే పెండింగ్‌లో ఉండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివ కుమార్ నాయుడు మరియు జిల్లా కలెక్టర్లు పాల్గొన్నారు. ఏప్రిల్ 1 నుండి భూసేకరణ , (R&R) కోసం సుమారు రూ. 3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించబడ్డాయని, దాదాపు రూ. 2,504 కోట్లు విడుదలయ్యాయని అధికారులు సమావేశంలో మిగతా 2లో..

## మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

- పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కల్యాణ్ పర్యటన
- ఫక్రుద్దీన్ పాలెంలో సుందరీకరించిన చెరువు ప్రారంభం
- పిఠాపురంలో రూ. 6 కోట్లతో 11 చెరువుల ఆధునీకరణ
- గ్రామాల్లో చెరువులను ఆహ్లాద, ఆరోగ్య కేంద్రాలుగా మార్చే ప్రణాళిక
- రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల అభివృద్ధి



పిఠాపురం : ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కల్యాణ్ సోమవారం సొంత నియోజకవర్గంలో పర్యటించారు. ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలోని మైసమ్మ చెరువు గట్టుపై వెలసిన మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, గ్రామీణ చెరువులకు సరికొత్త రూపునిచ్చే మిగతా 2లో..

## 2028 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా కుప్పం

- కుప్పంలో వివిధ పథకాల లబ్ధిదారులతో సీఎం చంద్రబాబు ముఖాముఖి
- సూపర్ సిక్స్, సంజీవని పథకాల అమలు తీరుపై ఆరా
- త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సంజీవని కార్యక్రమం విస్తరణకు ప్రణాళిక
- వ్యవసాయం, పర్యాటకం, మౌలిక వసతులపై అధికారులకు కీలక ఆదేశాలు



కుప్పం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ భరోసా వంటి పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలు, వాటితో కుటుంబంలో వచ్చిన ఆర్థిక మార్పుల గురించి లబ్ధిదారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో..

## టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం..

- మంత్రి లోకేశ్ మాస్ వార్నింగ్

- దైవం వంటి గురువులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరిక
- దేశానికి వన్నె తెచ్చిన క్రీడాకారులను జగన్ అవమానిస్తున్నారని ఆరోపణ
- ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి రావొద్దని హితవు



విజయవాడ : విజయవాడలో స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లపై దాడికి వైసీపీ ముఠాలు దాడికి దిగాయంటూ విద్యాశాఖ మంత్రి మిగతా 2లో..

# టీచర్లపై దాడి నిందితులను వదిలిపెట్టం..

నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీపై తీవ్ర ఆరోపణలు చేస్తూ 'ఎక్స్'లో పోస్టు చేశారు. క్రీడాకారులుగా దేశానికి పేరు తీసుకొచ్చిన వారికి అన్యాయం చేయడం సరికాదని అన్నారు. దైవంలా భావించే టీచర్లపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో అవకతవకలు జరిగాయంటూ ఫేక్ ఆరోపణలు చేసినప్పుడే జగన్ దుర్బుద్ధి బయటపడిందని లోకేశ్ విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చూపించి టీచర్ ఉద్యోగాలు సాధించిన వారిని వైసీపీ అవమానిస్తోందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలంటూ స్పోర్ట్స్ కోటా డీఎస్సీ-2025 టీచర్లు విజయవాడ శాప్ కార్యాలయం వద్ద అధికారులను కలిశారని లోకేశ్ తెలిపారు. ఈ సమయంలో వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు టీచర్లపై దాడికి దిగారని ఆరోపించారు. రౌడీ షీటర్లు, గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను టీచర్లపైకి ఉసిగొల్పారని లోకేశ్ ఆరోపించారు. గురువులపై రాడ్లు, కర్రలతో దాడి చేయడం దారుణమని అన్నారు. టీచర్లపై దాడి చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని లోకేశ్ స్పష్టం చేశారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, టీచర్ల జోలికి వైసీపీ రావడం మానుకోవాలని సూచించారు.

# షేక్ అహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ మృతిపై సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

స్మరించుకున్నారు. దివంగత షేక్ అహ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ముఖ్యమంత్రి.. షేక్ మహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తూమ్, అల్ మక్తూమ్ కుటుంబ సభ్యులు, దుబాయ్ ప్రజలకు హృదయపూర్వక సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో వారితో సంఘీభావం ప్రకటించారు.

## ఉద్యమ కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి ఆర్థిక భరోసా

కేదారి దంపతుల కుటుంబానికి రూ.10 లక్షల సాయం

తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన దివంగత లింగాల కేదారి, ఆయన భార్య దివంగత పుష్పలత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. హనుమకొండ శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన కేదారి దంపతులు సాధారణ హోటల్ నిర్వహిస్తూ ఉద్యమ సమయంలో ప్రజలకు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. అన్నం వృథా చేయకూడదనే అవగాహన కల్పిస్తూ సామాజిక బాధ్యతతో సేవలందించారు. కేదారి సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత సెప్టెంబర్ 10న జరిగిన విషాదకర సంఘటనలో మృతి చెందారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్‌ను అధికారులు ఆదేశించారు.

## కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలి

భర్తీ, ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన ప్రక్రియలను నిబంధనల మేరకు వేగవంతం చేయాలని సూచించారు. సిబ్బంది కొరత కారణంగా శాఖ కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలు, అనధికారికంగా ఖనిజాల తరలింపును అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అక్రమ కార్యకలాపాలు జరిగే ప్రాంతాలను గుర్తించి నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, విజిలెన్స్ బృందాలతో ఆకస్మిక తనిఖీలు, దాడులు చేపట్టి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా, అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎస్ స్పష్టం చేశారు. శాఖలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా గనులు, భూగర్భ వనరుల శాఖను మరింత సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే విధంగా సమన్వయంతో పనిచేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, డైరెక్టర్ జనరల్ (విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్)డి.ఎస్. చౌహాన్, ×జు&జ సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్ మైన్స్ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ యంగ్ ఫిలిం మేకర్స్ ఛాలెంజ్‌కు మంచి స్పందన

ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ఎఫ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. ముకుంద రెడ్డి, ప్రభుత్వ క్రియేటివ్ డైరెక్టర్ కొండా రాజు, జ్యూరీ కమిటీ చైర్మన్ హరీష్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. యువతలోని సృజనాత్మక ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, ఔత్సాహిక ఫిలిం మేకర్స్‌కు తమ ప్రతిభను చాటుకునేందుకు మరింత అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో గడువును పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల గద్దర్, ఎఫ్‌డీసీ ఈడి. కిషోర్ బాబు, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, విమలక్క, కాసర్ల శ్యామ్, పొన్నం రవిచంద్ర, అనిల్ జీలా తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీళ్లివ్వమంటే అరెస్టులా?

ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన రైతులను, బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల్సింది పోయి, బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు మాజీ ఎమ్మెల్యేలు, వందలాది మంది రైతులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ అరెస్టులకు పాల్పడుతున్నారని, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక్షస మనస్తత్వానికి నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు. జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం నీటిని విడుదల చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పంటలను కాపాడుకోవడానికి ప్రాజెక్టు గేట్లు ఎత్తేందుకు ప్రయత్నించిన రైతులపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు ప్రాజెక్టు వద్దకు వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి, భారీగా పోలీసులను మోహరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలను, రైతులను వెంటనే విడుదల చేసి, జూరాల ఆయకట్టుకు తక్షణమే సాగునీరు అందించాలని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పట్టణ పేదల సొంతింటి కలకు తొలి అడుగు






ఉన్న ప్రాంతాల్లోనే పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఎకరం వందల కోట్ల విలువ చేసే ప్రాంతంలో పేద కుటుంబాలకు ఇల్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారికి భద్రత, భరోసా కల్పిస్తోందన్నారు. ఇందిరమ్మ టవర్స్‌లో లబ్ధిదారులకు 17 నుంచి 20 గజాల వరకు అన్‌డివైడెడ్ షేర్‌తో పాటు అపార్ట్‌మెంట్‌పై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని, సేల్ డీడ్‌ను రిజిస్ట్రేషన్ చార్జీలు లేకుండా అందించే విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి రాజకీయ జోక్యానికి, పైరవీలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని, ఎవరి సిఫార్సులు, ఒత్తిళ్లకు లొంగకుండా అర్హత ఆధారంగా ఎంపిక జరుగుతోందన్నారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు కూడా 'క్యూర్' ప్రాంతంలో లాటరీ ఎంపికలను పబ్లిక్‌గా ప్రకటించి, అభ్యంతరాలు స్వీకరించే విధానాన్ని అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఒక్కో నియోజకవర్గంలో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే పలుచోట్ల టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు వేగం పుంజుకుంటాయని చెప్పారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాలల్లో తొలి దశలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసి, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని, రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. "ఇక్కడ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి పేద కుటుంబం నిరాశ చెందాల్సిన అవసరం లేదు. రెండో విడత, మూడో విడత, నాలుగో విడత, ఐదో విడతగా కూడా ఇళ్లు నిర్మిస్తాం. రాబోయే రెండున్నర సంవత్సరాల్లో 'క్యూర్' ప్రాంతంలో అర్హులైన పేదలకు దశలవారీగా ఇళ్లు అందిస్తాం" అని మంత్రి హామీ ఇచ్చారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి, వచ్చే బోనాల నాటికి ఇక్కడి నుంచే లబ్ధిదారులతో బోనాలు ఎత్తించే విధంగా నిర్మాణాలను వేగవంతం చేస్తామని అన్నారు. ఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, లబ్ధిదారులు తమ ఇల్లు ఎలా కడుతున్నారో మీ కళ్ల ముందే మీరు చూసుకోవచ్చు. వారానికి ఒకసారి వచ్చి నిర్మాణ పనులను పరిశీలించండి. నాణ్యతలో లోపం కనిపిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి. ఆ సమస్యను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.. "ఇది ప్రభుత్వం ఇచ్చే ఒక గిఫ్ట్ కాదు.. మీ పిల్లలకు, మీ భవిష్యత్ తరాలకు మిగిలే ఆస్తి. రాయదుర్గం వంటి ప్రాంతంలో 'నాకూ ఒక సొంత అపార్ట్‌మెంట్ ఉంది' అని మీ పిల్లలు గర్వంగా చెప్పుకునేలా ఈ ఇంటిని కాపాడుకోండి" అని మంత్రి కోరారు. గతంలో పేదలకు ఇళ్లు ఇస్తామని చెప్పి నగరానికి 3040 కిలోమీటర్ల దూరంలో నిర్మించిన విధానాలకు భిన్నంగా, కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డునే పేదలకు ఇళ్లు నిర్మిస్తోందని మంత్రి అన్నారు. పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమాన్ని కూడా రాజకీయ విమర్శలకు ఉపయోగించుకోవడం సరికాదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేదల ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీలు, అమలు చేసిన పనులపై ప్రజలే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

# రైతులకు రూ. 813 కోట్ల చెల్లింపునకు ఉత్తమ్ గడువు

తెలిపారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో పెండింగ్‌లో ఉన్న మొత్తంలో, సుమారు రూ. 502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ. 311 కోట్లు కలెక్టర్ల వద్ద ఉన్నాయని వారు వివరించారు. భూమిని కోల్పోయిన రైతులకు చేరాల్సిన నిధులు అలానే ఉండిపోవడం ఆందోళనకరమని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. అవార్డుల ప్రక్రియ మరియు చెల్లింపులను సులభతరం చేయడానికి కలెక్టర్లు స్వయంగా జోక్యం చేసుకుని చర్చలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. "నిధులు విడుదలైనప్పుడు అవి భూమిని కోల్పోయిన రైతులకు తప్పక చేరాలి. ఒకవేళ ఏదైనా సరైన కారణం వల్ల పంపిణీ చేయలేకపోతే, ఆ కారణాన్ని వివరించి, నిధులను ఖాళీగా ఉంచే బదులు తిరిగి అప్పగించాలి," అని ఆయన అన్నారు. నీటిపారుదల ప్రాజెక్టుల వేగవంతమైన పూర్తిని లక్ష్యంగా చేసుకుని, భూసేకరణ, =&= మరియు అటవీ శాఖ సంబంధిత అవసరాల కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రూ. 6,000 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రాధాన్యతా ప్రాజెక్టులకు నిధుల కొరత వల్ల ఆలస్యం కాకుండా ఉండేందుకు, ఈ నిధులను సాధారణ నీటిపారుదల బడ్జెట్‌కు వెలుపల సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు.

***భూమిని వదులుకుంటున్న రైతుల పట్ల మానవతా దృక్పథం***

అవార్డులు జారీ అయి, కేసులు చెల్లింపునకు వాస్తవంగా సిద్ధమైన తర్వాతే టోకెన్లను జారీ చేయాలని ఉత్తమ్ స్పష్టం చేశారు. అదే సమయంలో, రైతుల పట్ల మానవతా, సహేతుకమైన దృక్పథంతో భూసేకరణ జరగాలని ఆయన నొక్కి చెప్పారు. "రైతుల భూములను స్వాధీనం చేసుకునేటప్పుడు ప్రభుత్వం వారికి అన్యాయం చేయాలని అనుకోవడం లేదు. చట్టపరమైన పరిధిలో, సరైన ప్రక్రియ ప్రకారం, నష్టపరిహారం ప్రస్తుత మార్కెట్ విలువలకు సహేతుకంగా సాధ్యమైనంత దగ్గరగా ఉండాలి," అని ఆయన అన్నారు. అవార్డు తర్వాత నష్టపరిహారం చెల్లించని సందర్భాల్లో, వర్తించే చోట చట్టబద్ధమైన వడ్డీని చెల్లించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కోర్టు లేదా యాజమాన్య హక్కుల వివాదాలకు సంబంధించిన కేసులలో, పెండింగ్‌లో ఉన్న అన్ని కేసులను క్రోడీకరించి, వాటిపై ప్రత్యేక న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు అడ్వకేట్ జనరల్ దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి నల్గొండ, యాదాద్రి-భోంగిర్, నారాయణపేట, సిద్దిపేట, వికారాబాద్, జగిత్యాల, హనుమకొండ తదితర జిల్లాల్లో నెలకొన్న అడ్డంకులను పరిశీలించారు. నల్గొండ జిల్లాలో, చింతపల్లి జలాశయం, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ జలాశయం, ఉదయసముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన జాప్యాలను ఉత్తమ్ సమీక్షించారు. పెండ్లిపాకళ కోసం భూసేకరణను తక్షణమే పూర్తి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ఎస్.ఎల్.బి.సి. సొరంగం పూర్తయిన తర్వాత దాని ప్రయోజనాలను పొందడానికి ఈ జలాశయం కీలకమని ఆయన పేర్కొన్నారు. "సొరంగం పూర్తయినప్పటికీ, బ్యాలెన్సింగ్ జలాశయం కోసం భూసేకరణ అసంపూర్తిగా మిగిలిపోతే, పెట్టిన పెట్టుబడి ఆశించిన ప్రయోజనాన్ని ఇవ్వదు," అని ఆయన హెచ్చరించారు. రెండు మూడు వారాలను సాధారణ పరిపాలనా ప్రక్రియ సమయంగా భావించకుండా, గడువును కుదించాలని కలెక్టర్లను పదేపదే కోరారు. అనేక నీటిపారుదల ప్రాజెక్టులు గణనీయంగా పూర్తయినప్పటికీ, పెండింగ్‌లో ఉన్న పంపిణీ కాలువలు, అనుసంధాన పనులు, భూసేకరణ అవసరమైన చిన్న చిన్న ప్రాంతాల కారణంగా వాటి ప్రయోజనాలు నిలిచిపోవడంతో భూసేకరణ కీలకమైందని ఉత్తమ్ అన్నారు. బ్యాంకు ఖాతాలలో నిధులను నిరుపయోగంగా ఉంచకుండా, కేసులు చెల్లింపునకు సిద్ధమైనప్పుడే వాటిని సేకరించాలని కలెక్టర్లకు చెబుతూ, ప్రధాన కార్యదర్శి వివేకవంతమైన ఆర్థిక నిర్వహణను కూడా నొక్కి చెప్పారు.

# 2028 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా కుప్పం



అదేవిధంగా, కుప్పంలోని యువ పారిశ్రామికవేత్తలతో సమావేశమై వారికి ప్రభుత్వ ప్రోత్సాహంపై భరోసా ఇచ్చారు. పైలట్ ప్రాజెక్టుగా అమలవుతున్న సంజీవని సేవల లబ్ధిదారులతో మాట్లాడి, పథకం పనితీరుపై ఆరా తీశారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవాలనే లక్ష్యంతో, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే మా ప్రభుత్వ ధ్యేయం" అని స్పష్టం చేశారు.

**అభివృద్ధి పనులపై సమీక్ష, అధికారులకు ఆదేశాలు**

కుప్పంలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పనపై స్థానికులతో సీఎం చర్చించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. జల్ జీవన్ మిషన్ పనుల కోసం కొత్త రోడ్లు వేయడానికి ముందే పైప్‌లైన్లు వేయాలని, రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి స్ట్రీట్ లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

**కుప్పం దేశానికే ఆదర్శం**

"2028 నాటికి కుప్పం నియోజకవర్గాన్ని కార్బన్ న్యూట్రల్‌గా మార్చడమే లక్ష్యం. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రతి ఇంటిపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలి. వ్యర్థాలను సంపదగా మార్చి, పచ్చదనాన్ని 80 శాతానికి పెంచి కుప్పాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. వ్యవసాయ వ్యయం తగ్గించి, రైతుల ఆదాయం పెంచేందుకు ప్రణాళికలు రచిస్తామని, పర్యాటకంగాను కుప్పాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. జీరో పావర్టీ కార్యక్రమంలో భాగంగా 2026 డిసెంబరు నాటికి నియోజకవర్గంలోని 8,904 'బంగారు కుటుంబాలను' ఆర్థికంగా ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.



# మైసమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన పవన్ కల్యాణ్

బృహత్తర కార్యక్రమంలో భాగంగా రూ. 73 లక్షల వ్యయంతో సుందరీకరించిన మైసమ్మ చెరువును ప్రజలకు అంకితం చేశారు. గ్రామాల్లోని చెరువులను కేవలం నీటి వనరులుగా కాకుండా, ప్రజలందరికీ ఆహ్లాదాన్ని, ఆరోగ్యాన్ని పంచే సామాజిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ తెలిపారు. ఫకృద్దీన్ పాలెంలోని మైసమ్మ చెరువును రాష్ట్రానికే ఒక మోడల్‌గా అభివృద్ధి చేసినట్లు వివరించారు. చెరువు చుట్టూ ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ ఎయిర్ జిమ్, పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. చెరువు గట్టుపై కలియదిరుగుతూ, అక్కడి వృక్షాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెరువు మధ్యలో నూతనంగా నిర్మిస్తున్న నందీశ్వరుడి సహిత శివుని విగ్రహాన్ని పరిశీలించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా చెరువు గట్టును బలోపేతం చేసి, పచ్చదనంతో నింపారు. ప్రజలు వ్యాయామం చేసుకునేలా ఓపెన్ జిమ్‌తో పాటు, జాతీయ భావాన్ని పెంపొందించేలా జెండా స్థూపాన్ని కూడా ఏర్పాటు చేశారు. చెరువు పక్కనే చిన్నారుల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన పార్కును పిల్లలతో కలిసి ప్రారంభించిన పవన్ కల్యాణ్, వారితో సరదాగా గడిపి చాక్లెట్లు పంచారు.

**రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆధునికీకరణ**

ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన (PMKSY) నిధులతో



రాష్ట్రవ్యాప్తంగా రూ. 50 కోట్లతో 105 చెరువుల సుందరీకరణ పనులు చేపట్టినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. ఒక్క పిఠాపురం నియోజకవర్గంలోనే రూ. 6 కోట్లతో 11 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, వీటికి సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కాకినాడ జిల్లా పరిధిలో అభివృద్ధి చేసిన 14 చెరువుల ఫొటో గ్యాలరీని తిలకించారు. ఈ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని చెరువుల పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యటనలో భాగంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# జెన్-జీలో తగ్గని బీజేపీ క్రేజ్ !

ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా నవతరం యువత జెన్-జీ మనోగతంపై జరుగుతున్న ప్రచారాలకు తెరదించాయి. కేంద్రంలో బీజేపీ వరుసగా అధికారంలో ఉన్నందున .. ఉద్యోగాలు, నిరుద్యోగం, అగ్నివీర్ వంటి అంశాలను అడ్డంపెట్టుకుని జెన్-జీ ఓటర్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలానికి క్రమంగా దూరమవుతున్నారంటూ ఇండియా కూటమి, వామపక్ష వర్గాలు చేసిన ప్రచారాలు డీయూ వేదికగా తేలిపోయాయి. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో నాలుగు కీలక పోస్టులలో మూడింటిని ఏబీవీపీ ఏకపక్షంగా కైవసం చేసుకోవడం ద్వారా.. దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో నేటి తరం యువత ఇప్పటికీ బీజేపీ అనుబంధ సంస్థల వైపే అత్యంత బలంగా నిలబడుతోందని తేలిపోయింది. దేశ నలుమూలల నుంచి వివిధ నేపథ్యాలు, సంస్కృతులు, సామాజిక వర్గా లకు చెందిన ప్రతిభావంతులైన దాదాపు లక్షన్నర మందికి పైగా విద్యార్థులు ప్రాతినిధ్యం వహించే మినీ ఇండియాలాంటి క్యాంపస్ ఢిల్లీ విశ్వవిద్యాలయం. అలాంటి చోట స్వచ్ఛందంగా పోలింగ్ బూత్‌లకు వచ్చి ఏబీవీపీ అభ్యర్థులకు జైకొట్టారంటే.. యువ ఓటర్లు ఇప్పటికీ మోదీ మార్క్ జాతీయ వాదం, స్థిరమైన అభివృద్ధి అజెండాకే పట్టం కడుతున్నారని రుజువవుతోంది. కేవలం భావోద్వేగ నినాదాలకే పరిమితం కాకుండా, లైబ్రరీ టైమింగ్స్ విస్తరణ, క్యాంపస్ స్పెషల్ మెట్రో ఫీడర్ బస్సులు, హాస్టల్ సదుపాయాలు, మహిళా భద్రత వంటి ప్రాక్టికల్ సమస్యలపై నిరంతరం పోరాడే ఏబీవీపీని విద్యార్థులు తమ గొంతుకగా ఎంచుకున్నారు.మరోవైపు ప్రతిపక్షాలు నిర్మించిన నెరేటివ్స్ క్యాంపస్‌లలో ఏమాత్రం పనిచేయలేదనడానికి ఈ ఫలితాలే ప్రత్యక్ష సాక్ష్యం. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐతో పాటు వామపక్ష కూటమి విద్యార్థుల మధ్య ప్రవేశపెట్టిన యాంటీ-బీజేపీ సెంటిమెంట్ క్షేత్రస్థాయిలో పటాపంచలైంది. చివరికి ఆ వ్యతిరేకత కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలకే దారితీసి.. సొంత రెబల్ అభ్యర్థి రికార్డు మెజారిటీతో నెగ్గేలా చేసిందే తప్ప, వ్యవస్థీకృతంగా విద్యార్థులను ఆకట్టుకోవడంలో ప్రతిపక్షాలు ఘోరంగా బోల్తా పడ్డాయి. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, క్యాంపస్‌లలో విశ్వసనీయత సంపాదించుకోవడంలో ఏబీవీపీ వేసిన రూట్ మార్చేలా చేయడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి.ఈ ఎన్నికల సరళిని విశ్లేషిస్తే నవతరం ఓటర్లు కేవలం ప్రతిపక్షాల విమర్శలను గుడ్డిగా నమ్మడం లేదని, ఎవరు క్షేత్రస్థాయిలో పక్కాగా డెలివర్ చేయగలరనే ఆచరణాత్మక ఆలోచనతోనే ఓటేస్తున్నారని స్పష్టమైంది. జెన్-జీ ఓటు బీజేపీ నుంచి చేజారిపోతోందన్నది కేవలం సోషల్ మీడియా బబుల్స్‌లో సాగే ఊహాగానం మాత్రమేనని, వాస్తవ ఎన్నికల బ్యాలెట్ వద్దకు వచ్చేసరికి బీజేపీ భావజాలానికి నవతరం యువత తిరుగులేని మద్దతు లభిస్తోందని ఈ డీయూఎస్‌యూ తీర్పు బలంగా చాటిచెప్పింది. ఇప్పటివరకు ప్రధానంగా ఏకపక్ష సందేశాలకే పరిమితమైన ప్రచార విధానానికి బదులుగా.. ఇకపై యువతతో ద్విముఖ సంభాషణకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. యువతతో తమ పార్టీకి ఉన్న కమ్యూనికేషన్ లోటును జెన్-జీ ఉద్యమం స్పష్టంగా బయటపెట్టిందని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుత తరం బాధ్యతాయుతమైన సమాధానాలు కోరుతోందని వారు విశ్లేషిస్తున్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా ఒక్కటే పరిష్కారం కాదని, వ్యవస్థలో సమూల మార్పులు అవసరమనే భావన యువతలో బలంగా ఉందని పార్టీ గుర్తించినట్లు తెలుస్తోందిఎక్స్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు జెన్-జీని సమర్థంగా చేరుకోవడంలో ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదని బీజేపీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు ఈ వేదికలను మరింత సమర్థంగా వినియోగిస్తూ యువతను ఆకర్షిస్తున్నాయని బీజేపీ భావిస్తోంది. దీంతో సోషల్ మీడియా వ్యూహంలో మార్పులు తప్పనిసరి అయ్యాయని నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువగా వినియోగించే ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, రెడ్డిట్ మాధ్యమాల్లో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ యోచిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా యువకులతో కూడిన సోషల్ మీడియా బృందాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఇలాంటి బృందాలు ఉంటే ప్రభుత్వ విధానాలు, పార్టీ సందేశాలను యువతకు వారి భాషలో, వారికి నచ్చే శైలిలో చేరవేయవచ్చని బీజేపీ నాయకత్వం భావిస్తోంది. యువతతో సమర్థవంతంగా మాట్లాడాలంటే యువతే ప్రధాన పాత్ర పోషించాలని, పెద్దలు కూడా వారితో మాట్లాడేటప్పుడు వారి శైలినే అనుసరించాల్సి ఉంటుందని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. నరేంద్ర మోదీ వ్యవహరించిన తీరును పార్టీ ఉదాహరణగా చూపుతోంది. విద్యార్థుల ఆందోళనల సమయంలో ప్రధాని సెల్ఫీ వీడియోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయడం యువతను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయమని పార్టీ నేతలు చెబుతున్నారు. యువత ఎక్కువ యాక్టివ్‌గా ఉండే సమయాన్ని, వారికి చేరువైన మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా వారితో మమేకమయ్యే ప్రయత్నం చేశారని పేర్కొంటున్నారు. అంతేకాకుండా, కేంద్ర మంత్రులు కూడా ఇన్‌స్టాగ్రామ్‌లో మరింత చురుకుగా ఉండాలని, ప్రజలతో ఇంటరాక్టివ్‌గా వ్యవహరించాలని కేబినెట్ సమావేశంలో ప్రధాని సూచించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఇటీవల జరిగిన ఎన్డీయే ఎంపీల సమావేశంలో భారతదేశం వివిధ దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. యూపీఏ ప్రభుత్వ కాలంతో పోలిస్తే మోదీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల కలిగే ప్రయోజనాలను, చైనాతో పోలికలను, రాష్ట్రాల వారీగా లాభాలను వివరించారు. ఈ తరహా అంశాలను కేవలం గణాంకాల రూపంలో కాకుండా ఇన్‌స్టా రీల్స్, చిన్న వీడియోలు, గ్రాఫిక్స్, ప్లకార్డుల ద్వారా సులభంగా అర్థమయ్యే విధంగా యువతకు చేరవేయాలని పార్టీ ఆలోచిస్తోంది. ప్రభుత్వ విజయాలను ఆకర్షణీయమైన రూపంలో ప్రజెంట్ చేయడం ద్వారా యువతను మరింతగా ఆకట్టుకోవచ్చని భావిస్తోంది.నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో రీ-ఎగ్జామినేషన్ విజయవంతంగా నిర్వహించిన తర్వాత వివాదం తగ్గిపోతుందని భావించినప్పటికీ, అది జరగలేదని బీజేపీ నేతలు విశ్లేషిస్తు న్నారు. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ చర్యలను విద్యార్థులకు సమర్థవం తంగా వివరించలేకపోవడమేనని వారు అంచనా వేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా జెన్-జీతో నిరంతర, పారదర్శక, వేగవంతమైన కమ్యూనికేషన్ వ్యవస్థను రూపొందించేందుకు బీజేపీ కసరత్తు ప్రారంభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.రానున్న రాష్ట్ర ఎన్నికలతో పాటు జాతీయ రాజకీయాల్లోనూ బీజేపీ పట్ల యువత ఆకర్షణ చెక్కుచెదర లేదనడానికి ఈ ఫలితాలే గట్టి తార్కాణంగా నిలుస్తున్నాయన్న వాదన వినిపిస్తోంది.

## ఆదిలాబాద్ ఎయిర్పోర్టుకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలి - పద్మశాలి సంఘం



ఆదిలాబాద్ జిల్లా సెప్టెంబర్ 21( విజన్ ఆంధ్ర బ్యూరో)ఆదిలాబాద్ లో నూతనంగా ఏర్పాటు అయ్యే జాయింట్ యూజర్ ఎయిర్పోర్ట్ కు ఆదిలాబాద్ జిల్లా ముద్దుబిడ్డ స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ నామకరణం చేయాలని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేత రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతిని పురస్కరించుకొని బాపూజీ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అదిలాబాద్ ఎయిర్పోర్టుకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని, ఈనెల 27న బాపూజీ జయంతి సందర్భంగా ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అధికారికంగా సెలవుదినంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు జక్కుల సత్యనారాయణ, ఆశమ్మ, అనుముల ఉష న్న, కుర్ర రవీందర్, అడెల్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణికి 58 దరఖాస్తులు అందాయి.

**- జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్,**



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 21 : ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదు లు, వినతులను అధికారులు సత్వరం పరిష్కరించి, ఆ వివరాలను సంబంధిత ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి చేన్నయ్య, దేవ సహాయం, లతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ప్రజల నుంచి అర్జీలు, వినతిపత్రాలను స్వీకరించారు. సీఎం ప్రజావాణి ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాకు అందుతున్న ప్రజా వినతులను సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి ఆర్జీని సంబంధిత శాఖకు పంపించి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. స్వీకరించిన వినతులు, ఆర్జీలకు సంబంధించిన పురోగతి, పరిష్కార వివరాలను సంబంధిత ఆర్జీదారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని సమస్యను పరిష్కరించడం సాధ్యం కాని సందర్భాల్లో అందుకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ నివేదిక రూపొందించి, ఆ విషయాన్ని కూడా సంబంధిత ఆర్జీదారునికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ విభాగాలసూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) : ప్రజావాణి దరకాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి , పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారము జిల్లా కలెక్టరేట్ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, గ్రామ పంచాయతి, హౌసింగ్ , తదితర అంశాలకు సంబంధించిన 117 వినతులను సమర్పించారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం పరిశీలించి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, దరఖాస్తులపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టుర్,డి ఆర్ ఓ స్వర్ణ లతా, జాడ్ పి సి ఇ ఓ సుదీర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి కవిత**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) : రైతులు ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, ఎరువులు, విత్తనాలు ఇతర వ్యవసాయ సేవలను నిరంతరాయంగా పొందేందుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కవిత సూచించారు. 2026 అక్టోబర్ 1లోగా జిల్లాలోని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకుని రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే వివిధ వ్యవసాయ పథకాలు సేవలను పొందేందుకు రైతులకు సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. రైతులు తమ ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ స్థితిని ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చు. ఇందుకోసం అధికారిక ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వివరాలను నమోదు చేసి ఐడీని ధృవీకరించుకోవచ్చని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్‌సైట్: https://tlfr.agristack.gov.in/farmer/registry రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోని రైతులు తమ సమీప కామన్ సర్వీస్ సెంటర్ (CSC)/మీసేవ కేంద్రం లేదా తమ పరిధిలోని లివ్యవసాయ విస్తరణాధికారి (AEO) ను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్లను గడువులోగా పూర్తి చేసేందుకు వ్యవసాయ శాఖ పరిధిలోని క్లస్టర్ల వారీగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ సేవలు పొందడంలో ఎలాంటి అంతరాయం కలగకుండా రైతులందరూ వెంటనే తమ ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్థితిని పరిశీలించుకుని, 2026 అక్టోబర్ 1లోగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఐడీ పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి కవిత రైతులకు సూచించారు

# పంటలు ఎండిపోతున్న పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం

**- సాగునీరు విడుదల చేయాలని రాస్తారోకో**




మరికల్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) : రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో నడిచిన రైతు రాజ్యం పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాక్షస పాలన సాగుతుందని ఇందిరమ్మ రాజ్యం కాదని దళారీల రాజ్యమని రైతులకు కోయిల్ సాగర్ ఆయకట్టు కింద సాగుచేసిన వరి పంటలకు నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని వెంటనే ప్రభుత్వం సాగునీరు విడుదల చేయాలని మండల టిఆర్ఎస్ అధ్యక్షులు లంబడి తిరుపతయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని అంతర్రాష్ట్ర రహదారిపై టిఆర్ఎస్ నాయకులు గంటపాటు రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పది సంవత్సరాలపాటు సాగునీరు అందించి 24 గంటలు ఉచిత కరెంటును ఇచ్చి రైతు కలలో ఆనందం చూస్తే నేడు రైతు కలలో కన్నీరు చూడాల్సి వస్తుంది కాంగ్రెస్ పాలనలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు సతమతమవుతున్నారన్నారు కోయిల్ సాగర్ ప్రాజెక్టు పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు విడుదల చేయకుండా పంటలను ఎండబెడుతున్నారని మండిపడ్డారు.ఆయకట్టు కింద రాకుండా పూసలపాడు పెద్ద చింతకుంట తీలేరు గ్రామాల రైతులు బోరు బావుల కింద పంటలను దాదాపు వందల ఎకరాలు సాగు చేస్తున్నారు పంట చివరి దశలో ఉండడంతో నీరు లేక ఎండిపోతున్నాయని పెట్టిన పెట్టుబడులకు చేసిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందన్నారు.పండగ ఎండిపోతున్న రైతులను పట్టించుకోకూడదని దురుద్దేశంతో ప్రభుత్వం ఈ విధంగా సాగునీరు విడుదల చేయకుండా వ్యవహరిస్తుందన్నారు.రైతులపై కనికరం చూపించని ప్రభుత్వం ఎందుకని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల కష్టాలు పెరిగాయని వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సాగునీరు సక్రమంగా అందక పోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికల ముందు ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతులను ప్రజలను తుంగల్లో తొక్కి రాష్ట్రాన్ని తీవ్ర కరువు కోతలోకి నెట్టారన్నారు.కాలం తెచ్చింది కాదు రేవంత్ రెడ్డి పాలన వల్ల తెచ్చిన కరువు అని మండిపడ్డారు.వెంటనే ప్రభుత్వం ప్రాజెక్టు అధికారులు స్పందించి సాగునీటి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీలర్ సింగల్ విండో అధ్యక్షులు రాజేందర్ గౌడ్ కృష్ణారెడ్డి వీరబసంత్ రామస్వామి రవికుమార్ చంద్రశేఖర్ శివకుమార్ సత్య రెడ్డి విష్ణువర్ధన్ నర్సింలు అనంతరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పట్టవు...


# ప్రజావాణి అక్కర్లేదు?!

**- 6 శాఖలు తప్ప, 17 శాఖల అధికారుల నిర్లక్ష్యం పై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలి!**

**- కాళీ కుర్చీలతో ప్రజావాణి మామ! నిర్లక్ష్యం అధికారులపై చర్యలకు ప్రజాసంఘాల డిమాండ్**

**- పెంట్లవెల్లి ఎంపీడీఓ పర్యవేక్షణా లోపమా? అధికారుల నిర్లక్ష్యమా?**

**- పత్రికల్లో కథనాలు వచ్చినా అజ్ఞాతంలోనే జిల్లా అధికారులు!**



కొల్లాపూర్ /పెంట్లవెల్లి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) : 'ప్రజాసమస్యల త్వరితగతిన పరిష్కారమే లక్ష్యం.. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలి..' ప్రభుత్వం నుంచి నిత్యం వినపడే లీకులు, ప్రకటనలు ఇవి. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల తీరు 'ఏనుగు తిన్నా వెలగపండు'లా తయారైంది. నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి, బాధ్యతారాహిత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. మండల స్థాయిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి పరిష్కరించాల్సిన ఈ ముఖ్యమైన కార్యక్రమం కేవలం 'తూతూమంత్రం'గా సాగడం స్థానికులను తీవ్ర నిరాశకు గురిచేసింది.

***17 శాఖల అధికారులు జంప్!***

మండల పరిధిలో ప్రజలకు సంబంధించిన 23 కీలక శాఖలు పనిచేస్తుండగా, ప్రజావాణికి మాత్రం విద్యాశాఖ ఎంఈఓ తో పాటు కేవలం 5 శాఖల ప్రతినిధులు మాత్రమే హాజరవడం గమనార్హం. మిగిలిన 17 శాఖల అధికారులు అసలు ఈ కార్యక్రమాన్ని పట్టించుకున్న పాపాన పోలేదు?. సుదూర ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వచ్చిన పేద ప్రజలకు కార్యాలయంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. రూ.100 ఖర్చు పెట్టుకుని, పనులు వదులుకుని వచ్చిన అర్జీదారులు అధికారుల వైఖరిని చూసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

***ఎవరిది లోపం?***

ప్రజావాణికి అధికారులు ఇంత విచ్చలవిడిగా గైర్హాజరవుతుంటే పర్యవేక్షించాల్సిన మండల పరిషత్ అధికారి (ఎంపీడీఓ) అసలు ఏం చేస్తున్నారు? అనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఇది సంబంధిత మండల పరిషత్ అధికారి పర్యవేక్షణా లోపమా? లేక మండల అధికారులకు ఎంపీడీఓ పై, ప్రజావాణిపై లేని నిర్లక్ష్యమా? కనీసం గైర్హాజరైన అధికారులపై




సమాధానం కోరే ధైర్యం కూడా మండల యంత్రాంగం చేయడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

***జిల్లా అధికారుల ఉదాసీనత:***

పెంట్లవెల్లి ప్రజావాణిలో అధికారుల హాజరు శాతం, వారి పనితీరుపై గతంలో పలుమార్లు పత్రికల్లో సమగ్ర కథనాలు ప్రచురితమయ్యాయి. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చినా, జిల్లా స్థాయి అధికారులలో చలనం రాకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పత్రికల ద్వారా వార్తలు వస్తున్నా స్పందించని జిల్లా స్థాయి అధికారులు, ఇక్కడ క్షేత్రస్థాయిలో అధికారులు చేస్తున్న దందాలు, చూపుతున్న నిర్లక్ష్యాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

***తక్షణమే చర్యలు తీసుకోవాలి:***

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, పెంట్లవెల్లి ప్రజావాణికి నిరంతరం గైర్హాజరవుతున అధికారులపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యలకు తగిన న్యాయం జరిగేలా మండల పరిషత్ అధికారులను ఆదేశించాలని ప్రజాసంఘాలు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రీమియం క్వార్ట్జ్‌కు నగరంలో పెరుగుతున్న డిమాండ్




హైదరాబాద్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) : లగ్జరీ హౌసింగ్ మార్కెట్ విస్తరణతో హైదరాబాద్‌లో ప్రీమియం క్వార్ట్జ్ సర్ఫేస్‌లకు డిమాండ్ పెరుగుతోందని స్పెక్టా వ్యవస్థాపకుడు అంకిత్ జైన్ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 2025-26లో రూ.10 కోట్లకు పైబడిన గృహాల విభాగంలో రూ.8,562 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని తెలిపారు. డిజైన్ డెమోక్రసీ 2026లో సంస్థ 'క్రెస్ట్ కలెక్షన్'ను ప్రదర్శించిందని పేర్కొన్నారు. భారత దేశపు తొలి సూపర్-జంబో, అల్ట్రా-స్లీక్ 12 ఎంఎం క్వార్ట్జ్ కలెక్షన్‌గా పేర్కొన్న ఇందులో 9 షేడ్స్ ఉన్నాయని చెప్పారు. కోకాపేటలో రాబోయే ప్రతి 10 లగ్జరీ ప్రాజెక్టుల్లో 4 క్వార్ట్జ్‌కు ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు.

## పేటలో 24న రాత్రి గణేష్ శోభా యాత్ర

**- 25 సాయంత్రానికల్లా నిమజ్జనం చేయాలి**

**- గణేష్ ఉత్సవ సమితి**



నారాయణపేట, సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర) : నారాయణపేట జిల్లా కేంద్రంలో అనాదిగా దశా బ్దాలుగా ప్రతిష్టాత్మకంగా హిందూ పండుగ లో అత్యంత ముఖ్యమైన వినాయక నవరాత్రులు ముగించుకొని నిమజ్జన శోభాయాత్రకు ఈ సారి సైతం అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు పట్టణ గణేష్ ఉత్సవ సమితి తెలిపింది.వివిధ గణేష్ మండప నిర్వాహకులు సహకరించి నారాయణపేట నగరము లో ఈనెల 24 వ తేదీ రాత్రి జరుగు గణేష్ నిమజ్జనం శోభాయాత్ర లో హిందూ బంధువులందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 25 న సాయంత్రానికల్లా నిమజ్జనం ముగించాలని కోరారు.కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు భీమ్ చందర్ గౌడ్, కార్యద ర్శి మిర్చి వెంకటయ్య, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, నగర అధ్యక్షుడు మురళి బట్టడ్ నగర కార్యదర్శి ప్రవీణ్ కడదాస్ , రవికుమార్ గౌడ్ ,వడ్ల శ్రావణ్ ,రాజశేఖర్ ,సందీప్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ వినీత్



నారాయణపేట, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని చౌక్ బగ్జార్ సమీపంలో శ్రీ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ ముఖ్యఅతిథిగా హాజరై గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వినాయక మండపం నిర్వాహకులు జిల్లా ఎస్పీని ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ వినా యక చవితి ఉత్సవాలను ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో, భక్తిశ్రద్ధల తో, సోదర భావంతో నిర్వ హించుకోవాలని సూచించా రు. ఉత్సవాల సందర్భంగా ఇతరులకు ఇబ్బంది కలి గించే విధంగా పెద్ద శబ్దంతో సౌండ్ సిస్టమ్స్, డీజేలు ఏర్పాటు చేయవద్దని స్పష్టం చేశారు. నారాయణ పేట జిల్లా అంటేనే శాంతి భద్రతల పరిరక్షణలో నెంబ ర్ వన్ అనే విధంగా ప్రజ లు, ఉత్సవ నిర్వాహకులు, యువత పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ సూచించిన నిబంధనలను ప్రతి ఒక్క రూ పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వ హించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండపం నిర్వాహకులు, స్థానిక ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

**- ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్.**



భూపాలపల్లి జిల్లా :21 సెప్టెంబర్ పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 16 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మహిళలు, చిన్నారులకు యునాని వైద్య శిబిరం




కొల్లాపూర్, సెప్టెంబర్ 21:(విజన్ ఆంధ్ర) : నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ యునాని మండల వైద్యాధికారి డా. ఎం. జ్యోత్స్నాదేవి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ శిబిరంలో మహిళలు, చిన్నారులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఆరోగ్య పరిరక్షణ, యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. ఎం. జ్యోత్స్నాదేవి మాట్లాడుతూ.... ఈనెల 23వ తేదీన 11వ ఆయుర్వేద దినోత్సవాని పురస్కరించుకొని మూడు రోజులపాటు 21వతేదీ నుంచి 23 వరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు, ఇటి అవకాశాన్ని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యునాని వైద్యురాలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి డిస్పెన్సరీ ఫార్మసిస్టులు ఎం. రాజేశ్వరి, టి. రాజేశ్వరి తో పాటు యోగా ట్రైనర్లు పీ. ఫయ్యూమ్ ,ఎం.డి. రెహ్మున్నిస్సా, ఎన్. భారతి, ఎం. సురేష్ పాల్గొన్నారు.


**తెలంగాణ ప్రభుత్వము**

**రెవెన్యూ (భూసేకరణ) శాఖ**
**కలెక్టరేట్ :: మహబూబ్‌నగర్**

**ప్రాథమిక ప్రకటన**

**ఫారం – VI**

**(చట్టం – 30/2013 లోని సెక్షన్ 11 (1), సబ్ రూల్-1, రూల్ 19 ప్రకారం)**

**నెం. రెవ్/జి1/ఎల్.ఎ.జి./0031/2026-జి-సెక్షన్ తేది: 09-09-2026**

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్ గారికి, మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ మండలం, యెల్కిచెర్ల గ్రామంలో ప్రజా ప్రయోజనం కోసం, అనగా మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద ఘనాపూర్ బ్రాంచ్ కెనాల్‌పై ఉన్న కమాలుద్దీన్ మేజర్‌కు సంబంధించిన మైనర్ - 8ఎల్ కాలువను తవ్వడం కోసం మొత్తం ఎకరాలు 0.36 గుంటల భూమి అవసరమని కనిపించినందున, ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్. నెం. 51, ఇరిగేషన్ & సి.ఎ.డి. (ఎల్.ఎ. ఆర్&ఆర్/ ఎ2) డిపార్ట్‌మెంట్, తేదీ 25.07.2017 ద్వారా, 2013 సంవత్సరపు భూమి స్వాధీనం, పునరావాసం మరియు పునరావాస పునరుద్ధరణలో న్యాయమైన పరిహారం మరియు పారదర్శకత హక్కు చట్టంలోని అధ్యాయం - II మరియు అధ్యాయం - III నిబంధనలు మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు వర్తించకుండా మినహాయింపు ఇచ్చింది. అందువల్ల, పై పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 4 (1) ప్రకారం నిర్వహించవలసిన సామాజిక ప్రభావ అంచనా అధ్యయనం నిర్వహించబడలేదు. ఈ భూసేకరణ కారణంగా ఏ కుటుంబమూ నిర్వాసితులయ్యే అవకాశం లేదు. ప్రభావిత కుటుంబాల పునరావాసం మరియు పునరావాస పునరుద్ధరణకు సంబంధించిన ప్రయోజనాల కోసం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గారిని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్‌గా నియమించారు. అందువల్ల, పై పేర్కొన్న ప్రాజెక్టు కోసం మహబూబ్‌నగర్ జిల్లా, భూత్‌పూర్ మండలం, యెల్కిచెర్ల గ్రామంలో, ప్రామాణిక కొలత ప్రకారం ఎక్కువ లేదా తక్కువగా ఎకరాలు 0.36 గుంటల విస్తీర్ణం గల, దాని పూర్తి వివరాలు క్రింద ఇవ్వబడిన భూమి భూసేకరణకు లోబడి ఉన్నదని ఇందుమూలంగా తెలియజేయడమైనది:

**గ్రామము: యెల్కిచెర్ల మండలం: భూత్‌పూర్ జిల్లా: మహబూబ్‌నగర్**

| క్ర. సం. | సర్వే నెం. | మెట్ట/ మాగాణి | భూమి రకం | సేకరించు విస్తీర్ణం (ఎకరా) ఎ.గుం. | సంబంధిత వ్యక్తి పేరు & చిరునామా | పరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు | నిర్మాణాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 |
| 1 | 640 | మెట్ట | పట్టా | 0.06 | బాల స్వామి తండ్రి నారాయణ | - | - | - | - | టేక్ - 1 | - |
| 2 | 640 | మెట్ట | పట్టా | 0.05 | ఎం. బాలయ్య తండ్రి నారాయణ | - | - | - | - | టేక్ - 1 | - |
| 3 | 640 | మెట్ట | పట్టా | 0.05 | మురికి లక్ష్మయ్య తండ్రి బాలయ్య | - | - | - | - | నీమ్ - 1, తుమ్మ - 2 | - |
| 4 | 640 | మెట్ట | పట్టా | 0.07 | పట్టాదారు: వందనం భద్రయ్య తండ్రి పెద్ద నాగన్న స్వాధీనదారు: మొగుల య్య తండ్రి సత్యన్న | - | - | - | - | పల్లవ - 1, చిన్న పల్లవ - 3 | - |
| 5 | 640 | మెట్ట | పట్టా | 0.13 | మురికి రాములు తండ్రి బాలయ్య | - | - | - | - | బోర్ & ఆరే ట్రీ-1 | - |
| మొత్తం | | | | 0.36 | | | | | | | |

ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్, భూసేకరణ, భూ నిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం. 30/2013) లోని నియమములోని సెక్షన్ 11(1) ప్రకారం, సంబంధిత భూ యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ మరియు భూ సేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ గారు, ప్రత్యేక ఉప కలెక్టర్, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ గారిని మరియు వారి సిబ్బందిని, ఇట్టి భూ సేకరణకు సంబంధించి సెక్షన్ 12 ప్రకారం పైన తెలిపిన భూములలోని ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే, భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం, భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ గారి అనుమతి లేకుండా, ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి ఆ ప్రకటనలో ఉపహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. భూసేకరణ విషయములో సంబంధిత భూ యజమానులకు ఏమైనా అభ్యంతరములున్నయెడల, చట్టంలోని 15విభాగం ప్రకారం జిల్లా కలెక్టర్ / భూ సేకరణ అధికారి, యల్.ఎ. ఆర్ & ఆర్ యూనిట్-II, ఇరిగేషన్ ప్రాజెక్ట్, మహబూబ్‌నగర్ గార్లకు ఇట్టి ప్రకటన జారీచేసిన (60) దినముల లోపల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసియుంది.

| సం/- | సం/- | సం/- |
|---|---|---|
| ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ, ఆర్ & ఆర్, యూనిట్ – II, నీటిపారుదల ప్రాజెక్టులు, మహబూబ్‌నగర్ | అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మహబూబ్‌నగర్ | ఖుష్బూ గుప్తా, ఐ.ఎ.ఎస్. జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్ |

DIPR RO NO 896-LA/PP/ADVT/PUB/2026-27 తేదీ 21-09-2026


# కలెక్టరేట్ ప్రజావాణి 8 ఫిర్యాదులు

**- ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి కలెక్టర్**



నారాయణపేట ,సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర) : ప్రజావాణి ఫిర్యాదుల కు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరి ష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లోని ప్రజా వాణి సమావేశ మందిరం లో సోమవారం నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమా నికి 8 ఫిర్యాదులు వచ్చా యి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమ ర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించాలన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీ లను ఎప్పటికప్పుడు పరి శీలించి వెంటనే పరిష్క రించాలన్నారు. ఈ సమావే శంలో అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్ర, నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

**- ణేష్ శోభాయాత్ర, నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించుకోవాలి**
**- సుమారు 800 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు**
**- డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- 125 మంది డీజే నిర్వాహకులు, 25 మంది రౌడీషీటర్లు, 77 మంది కమ్యూనల్ షీటర్లు బైండోవర్**
**- సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, వీడియో గ్రఫీతో నిరంతర నిఘా**



నారాయణపేట, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లాలో గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

***1,728 గణేష్ విగ్రహాలకు ఆన్‌లైన్ నమోదు, జియో ట్యాగింగ్......***

జిల్లాలో మొత్తం 1,728 గణేష్ విగ్రహాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి జియో ట్యాగింగ్ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. దీని ద్వారా ప్రతి గణేష్ మండపం, విగ్రహం ఏర్పాటు చేసిన ప్రాంతం, నిమజ్జనానికి సంబంధించిన వివరాలు పోలీసులకు ముందుగానే అందుబాటులో ఉండటంతో పాటు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను సమర్థవంతంగా పర్యవేక్షించేందుకు వీలు కలుగుతుందని తెలిపారు.

***డీజేలకు అనుమతి లేదు......***

గణేష్ శోభాయాత్రల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని ఎస్పీ స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ఆర్డీఓ ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో డీజేలను నిషేధించినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 125 మంది డీజే యజమానులు, ఆపరేటర్లను బైండోవర్ చేయడంతో పాటు, అవసరమైన చోట డీజేలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

***ముందస్తు భద్రతా చర్యలు.....***

శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 25 మంది రౌడీషీటర్లు, 77 మంది కమ్యూనల్ షీటర్లు, మరో 54 మంది ఇతర వ్యక్తులను బైండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లా కలెక్టర్, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించడంతో పాటు గణేష్ ఉత్సవ కమిటీలు, మండపాల నిర్వాహకులు, ఆర్గనైజర్లు, యువత, మత పెద్దలతో పలు శాంతి సమావేశాలు నిర్వహించి శాంతియుతంగా పండుగను నిర్వహించడంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

***సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కఠిన చర్యలు.......***

గణేష్ నిమజ్జనం సందర్భంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే, అనుచిత, వివాదాస్పద పోస్టులు, వ్యాఖ్యలు చేయవద్దని ఎస్పీ సూచించారు. ఇతరుల మనోభావాలను కించపరిచే విధంగా పోస్టులు చేయడం, వదంతులు ప్రచారం చేయడం లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా జిల్లాలో సుమారు 800 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు.అదనపు ఎస్పీ 01 ,డీఎస్పీలు 02,సీఐలు 16,ఎస్సైలు 31,ఏఎస్ఐ/హెచ్‌సీలు 156 ,పోలీస్ కానిస్టేబుల్స్ 347,హోంగార్డులు 116 ౹ఊరా ప్లటూన్లు 03 విధుల్లో ఉంటారని తెలిపారు. నారాయణపేట, ఉట్కూర్, మక్తల్, కోస్గి పట్టణాల్లో ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులకు అనుగుణంగా వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

***సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా.........***

శోభాయాత్ర జరిగే మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా డ్రోన్ కెమెరాలు, వీడియో గ్రఫీ ద్వారా శోభాయాత్రను రికార్డు చేస్తూ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని చెప్పారు. నిమజ్జన ప్రాంతాల్లో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజల భద్రతకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.నిమజ్జన సమయంలో ప్రజలు తప్పనిసరిగా సూచనలను పాటించాల్సిందిగా తెలిపారు. బారికేడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటకూడదు.విగ్రహంతో పాటు కనీసం నలుగురు పెద్దలు ఉండేలా చూసుకోవాలి. అనుమతి లేని ప్రాంతాల్లో ఎవరూ నీటిలోకి దిగకూడదు. చిన్నారులను చెరువు, నది వైపు ఒంటరిగా పంపకూడదు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశాల్లోనే విగ్రహాలను నిమజ్జనం చేయాలి.ఈత రాని వారు నీటిలోకి దిగకూడదు. ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలపై పరిమితికి మించి ప్రయాణించకూడదు. వాహనాలపై నిలబడి ప్రయాణించకూడదు. క్రేన్లు, పడవలు, స్విమ్మర్ల విధులకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదు.విద్యుత్ వైర్లు, లైటింగ్ ఏర్పాట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలి. నిమజ్జన ప్రాంతాల్లో తోపులాటకు పాల్పడకుండా క్రమశిక్షణ పాటించాలి.మద్యం సేవించి శోభాయాత్రలో పాల్గొనడం, వాహనాలు నడపడం చేయకూడదు. తప్పిపోయిన పిల్లలు, వృద్ధులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప పోలీస్ సిబ్బందిని సంప్రదించాలి.గణేష్ నిమజ్జనం తాఖీ బాబా దర్గా ఉర్సు నేపథ్యంలో ప్రత్యేక భద్రత నారాయణపేట జిల్లా కేంద్రంలో గణేష్ శోభాయాత్ర, నిమజ్జనం మరియు తాఖీ బాబా దర్గా ఉర్సు కార్యక్రమాలు ఒకే సమయంలో జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు పరస్పరం సహకరించుకుంటూ మతసామరస్యాన్ని కాపాడాలని, తమ పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. ఎలాంటి వదంతులు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అనుచిత పోస్టులను సోషల్ మీడియాలో ప్రచారం చేయవద్దని, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

***జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి.........***

"గణేష్ ఉత్సవాలు భక్తి, శాంతి, సోదరభావానికి ప్రతీకగా నిలవాలి. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించుకుందాం. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని ఎస్పీ తెలిపారు. ఈ పత్రిక సమావేశం లో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ మహేష్, నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్&ఆర్ పనులను వేగవంతం విచేయాలి

**- రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసంపునరావాస పునరుద్ధరణ (ఆర్&ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 202627 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500



కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,లి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,101 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,504 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని,భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 111 ఫిర్యాదులు



నిజామాబాద్, సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ భవేష్ మిశ్రా అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 111 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ భుజంగరావు, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్, ట్రైనీ ఆర్డీఓ సందీప్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్లోబల్ పీస్ అవార్డు-26కు ప్రొ.సూర్య ధనంజయ్

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) :



అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా కోటిలోని యూనివర్సిటీలో తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమంలో చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్, విద్యావేత్త, సాహితీవేత్త ప్రొ.సూర్య ధనంజయ్ కు గ్లోబల్ పీస్ అవార్డు–2026 ప్రదానం చేశారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ అవార్డు ఎంపికను ప్రకటించారు. సూర్య ధనంజయ్ శాంతి, మత సామరస్యంపై మాట్లాడగా, రిజిస్ట్రార్ మల్లేశం గాంధీజీ పోరాటం, త్యాగాలను అధ్యయనం చేయాలని సూచించారు. కార్యక్రమంలో డా.విజయలక్ష్మి, డా.లోక పావని, డా.ప్రేమలత, డా.శశికళ, ప్రొ.కృష్ణాజీరావు, లయన్ ప్రేమ్ చంద్ జైన్, సూర్య బిచ్చుకారి, జి.వేణుగోపాల్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



**కాప్రా/సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి )**
తెలంగాణ స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 15వ.వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన కు ఘన నివాళులర్పిస్తున్న జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి చిలుకూరి అఖిలేష్, జర్నలిస్ట్ గుడి గణేష్, మెకానిక్ అసోసియేషన్ ముషీరాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు ప్రశాంత్ బల్లలు.


**తెలంగాణ ప్రభుత్వం**
**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ**
ఆపరేషన్, సెంట్రల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్.

**టెండర్ నోటీసు నెం. 07/2026-2027, హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్.**

అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి: టి.ఎస్. నెం. 07 (ఎస్.సి.) /2026-2027 ... ఇండియన్ ... టి.ఎస్.నెం. 34(జనరల్)/2026-27 - హైదరాబాద్ సెంట్రల్ సర్కిల్ ...
టెండర్ నిబంధనల అమ్మకం: 22-09-2026 (మంగళవారం) నుండి 29-09-2026 (మంగళవారం) సాయంత్రం 5 పి.ఎం. వరకు. సీల్డ్ టెండర్ల స్వీకరణ చివరి తేదీ: 30-09-2026 (బుధవారం) మధ్యాహ్నం 3 పి.ఎం. వరకు. టెండర్ ఓపెనింగ్ తేదీ: 30-09-2026 (బుధవారం) మధ్యాహ్నం 3:30 పి.ఎం.
అన్ని టెండర్ షెడ్యూళ్లు సంబంధిత డివిజన్ కార్యాలయాలనుండి సేకరించవలెను. అన్ని సమాచారం www.tgsouthernpower.com లేదా క్రింది సంతకం చేసిన వ్యక్తి నుండి పొందవచ్చు, ఫోన్: 8712469884 & 8712469969.

సం/-
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, సెంట్రల్ సర్కిల్, హైదరాబాద్.

DIPR RO NO 10327-PP/CL/ADVT/2026-27 తేదీ 21-09-2026

## ˇలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాలి



మహబూబ్ నగర్ సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర)కలెక్టర్ కార్యాలయం ఆవరణలోనీ వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పాల్గొన్నారు. ముందుగా మండపంలో ప్రతిష్టించిన గణపతి విగ్రహానికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా తన చేతులతో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జరుపుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం అన్ని అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. జిల్లాలో వర్షాబావ పరిస్థితుల వల్ల, నీటి కుంటలు చెరువులు ఎండిపోయినందున చిన్న, మధ్య తరహా విగ్రహాల నిమర్జనం కోసం బేబీ కుంటలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, మర్జన కార్యక్రమాన్ని శాంతియుతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, డి.ఆర్.ఓ. ఎ. నిర్మల,జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేందర్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీలో గణేష్ మండలి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం



కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో గణేష్ మండలి ఆధ్వర్యంలో రుద్రాభిషేక కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పండితులు పూసల మహేశ్వర శాస్త్రి, శశాంక్ ద్వివేది, వెంకటేష్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ మండలి సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు శివనామస్మరణతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. రుద్రాభిషేక కార్యక్రమంతో శ్రీనగర్ కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కాలనీ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శ్రేయస్సు కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గణేష్ మండలి సభ్యులు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి, ఆధ్యాత్మిక భావనతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మండలి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువత, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## నూతన సబ్ కలెక్టర్‌కు ఎమ్మెల్సీ దండే విఠల్ శుభాకాంక్షలు




కాగజ్‌నగర్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): కాగజ్‌నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సబ్ కలెక్టర్ హార్ష్ చౌదరిని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ హార్ష్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కాగజ్‌నగర్ డివిజన్ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్సీ దండే విఠల్ ఆకాంక్షించారు. నూతన సబ్ కలెక్టర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. వారు కూడా నూతన సబ్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు సబ్ కలెక్టర్‌తో పలు అంశాలపై చర్చించారు.

## బిటన్ కర్మ రిటర్న్స్

యునైటెడ్ కింగ్‌డమ్.. యూరోప్‌లోని ఓ ప్రధాన దేశంగా, ఒకప్పుడు భారత దేశాన్ని పాలించిన దేశమని చరిత్ర చెబుతుంది. బ్రిటన్, ఇంగ్లాండ్ పేర్లు కూడా వ్యవహారంలో ఉన్నాయి. ఈ దేశానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. అనేక ఆక్రమణలు, సామ్రాజ్యాల విస్తరణ, పారిశ్రామిక విప్లవం, ప్రజాస్వామ్య పరిణామాల సమాహారం ఇది. బ్రిటన్‌లో రాచరిక వ్యవస్థ కొనసాగుతున్నా.. ప్రపంచానికి ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను పరిచయం చేసిన ఘనత బ్రిటన్‌కు ఉంది. బ్రిటన్ పార్లమెంట్‌ను "మదర్ ఆఫ్ పార్లమెంట్స్" అని పిలుస్తారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించి ప్రధానమంత్రిని ఎన్నుకొని పరిపాలన కొనసాగిస్తున్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్&ఆర్ పనులను వేగవంతం విచేయాలి:: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర)రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం ˙పునరావాస పునరుద్ధరణ (ఆర్&ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహబూబ్ నగర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2026˙27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. లిరవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారులిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,లి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,101 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,504 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్నారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని,భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలి

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ**
**2026˙27లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల నిధులు విడుదల**
**ఇప్పటికే రూ.2,550 కోట్లు విడుదల.. లబ్ధిదారులకు పరిహారం చేరేలా చర్యలు చేపట్టాలి**
**అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి**
**భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, ప్రతి వారం పురోగతిపై సమీక్షించాలి**
**రైతులతో సంప్రదింపులు జరిపి నిబంధల ప్రకారం, మార్కెట్ విలువకు సమీపంగా పరిహారం అందించాలి**
**నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్**



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, పునరావాసం ˙పునరావాస పునరుద్ధరణ (ఆర్‌అండ్‌ఆర్) పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారుక్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,జూ రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులకు అవసరమైన నిధులను పూర్తిస్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. నీటిపారుదల శాఖకు కేటాయించిన నిధులకు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులను బదిలీ చేసి అవసరమైన మేరకు నిధులు సమకూర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. 2026˙27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విడుదలైన నిధుల్లో అధిక భాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు చేరకపోవడం ఆందోళనకరమని అన్నారు. జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. నిధులు సరిపోకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోయినా ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. విడుదలైన నిధులను అధికారుల వద్ద ఉంచి పనులను పెండింగ్‌లో పెట్టవద్దని స్పష్టం చేశారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్లు రెవెన్యూ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ భూసేకరణ పురోగతిని ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. ఇప్పటికే విడుదలైన రూ.2,550 కోట్లను పూర్తిగా వినియోగించిన అనంతరం అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణ నిబంధనల ప్రకారం జరగాలని, రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పరిహారం మార్కెట్ విలువకు సాధ్యమైనంత సమీపంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి బడ్జెట్‌కు అదనంగా ఇతర వనరుల నుంచి నిధులు సమకూర్చి మంజూరు చేస్తున్నందున అధికారులు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని భూసేకరణ పనులను పూర్తి చేయాలని మంత్రి సూచించారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తయ్యేలోపు పెండ్లిపాకల రిజర్వాయర్ పనులు పూర్తయ్యేలా భూసేకరణను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. భూసేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే హైదరాబాద్‌లోని భూసేకరణ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించుకోవాలని మంత్రి సూచించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవార్డు జారీ చేసిన తరువాత కూడా చాలా కాలం పరిహారం అందకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగి, అధిక పరిహారం కోసం డిమాండ్లు పెరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని సూచించారురాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాల్లో భూముల ధరలు పెరగడంతో అధిక మొత్తంలో పరిహారం కోరుతున్న కారణంగా కొంత ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ...జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, ఇతర పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం

**మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**
**కార్పొరేషన్‌లో 17 దరఖాస్తులు స్వీకరణ**




మేడ్చల్ జిల్లా, సెప్టెంబరు 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం అందించేందుకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులతో కలిసి దరఖాస్తుల్లోని సమస్యలను పరిశీలించి,నిర్ణీత సమయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 17 దరఖాస్తులు అందాయి. వీటిలో టౌన్ ప్లానింగ్‌కు 9,ఇంజినీరింగ్‌కు 2, ఎలక్ట్రికల్‌కు 2,ఎస్టేట్స్‌కు 1,అర్బన్ బయోడైవర్సిటీ (యూబీడీ)కి 1,శానిటేషన్‌కు 1,హెల్త్ విభాగానికి 1 దరఖాస్తు వచ్చాయి. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత విభాగాలకు పంపించి,అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరించడంతోనే పరిమితం కాకుండా,వాటి పరిష్కార స్థితి,తదుపరి చర్యలు, ఫాలోఅప్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకువచ్చేందుకు ప్రజావాణిని సమర్థవంతమైన వేదికగా వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన పౌర సేవలు అందించేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రజావాణిలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సూపర్ స్పెషాలిటీ పనులను వేగంగా పూర్తి చేయాలి :: ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియాన ఆదేశాలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 విజన్ ఆంధ్ర)వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించేందుకు తెలంగాణ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జెడ్. చొంగ్తూ సోమవారం హనుమకొండకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆమెకు పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం ప్రిన్సిపల్ సెక్రటరీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి భవనాన్ని సందర్శించి జరుగుతున్న నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవన నిర్మాణ పనుల పురోగతి, పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలి

**2026127లో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు**
**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో):నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. పెండింగ్ భూసేకరణ, పరిహారం, పునరావాస పనులపై సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ పాల్గొన్నారు. 2026˙27 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే విడుదలైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించి, అవసరాన్ని బట్టి అదనపు నిధులు విడుదల చేస్తామని పేర్కొన్నారు. అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యంగా పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు ప్రత్యేక అధికారులను నియమించి, రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి వారం భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కేవీఎస్‌బీ కుమారి, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి దయాకర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రాజధానిగా విశాఖ

విశాఖపట్టణం, సెప్టెంబర్ 19,విశాఖపట్నం భవిష్యత్‌లో మరింత వేగంగా విస్తరించే అవకాశాలున్న నగరంగా మారుతోంది. ఐటీ రంగం, డేటా సెంటర్లు (, పరిశ్రమలు, పర్యాటకం, వాణిజ్య కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ నగరానికి వచ్చే ప్రజల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉంది. మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి భారీ పారిశ్రామిక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే ఉపాధి అవకాశాలు పెరిగి ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు నగరానికి వచ్చే పరిస్థితి ఏర్పడవచ్చు. దీంతో రాబోయే సంవత్సరాల్లో విశాఖ జనాభా గణనీయంగా పెరిగే అవకాశం ఉందనే అంచనాలు వినిపిస్తున్నాయి.జనాభా పెరుగుదలతో పాటు నగర మౌలిక సదుపాయాలను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంటుంది. ముఖ్యంగా రవాణా, విద్యుత్, తాగునీరు, పారిశ్రామిక అవసరాలకు సరిపడా నీటి లభ్యత వంటి అంశాలు కీలకంగా మారనున్నాయి. ప్రస్తుతం ఉన్న నీటి వనరులతో భవిష్యత్ అవసరాలను తీర్చడం కష్టమయ్యే అవకాశం ఉన్నందున ముందుగానే దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

# వాలీబాల్, ఖో-ఖో సెలక్షన్స్‌కు సింగిరెడ్డి ఆర్థిక సహాయం

### బోడుప్పల్ ప్రభుత్వ పాఠశాలలో అండర్-14, అండర్-17 క్రీడల ఎంపికలు
### రూ.20 వేల విరాళం అందజేసిన మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి

బోడుప్పల్, సెప్టెంబరు 21 (విజన్ ఆంధ్ర ప్రతినిధి):మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్‌జీఎఫ్ ఘట్‌కేసర్ జోన్ ఆధ్వర్యంలో అండర్-14, అండర్-17 బాలబాలికలకు వాలీబాల్, ఖో-ఖో క్రీడల సెలక్షన్స్, టోర్నమెంట్స్ ఈ నెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నారు. క్రీడల నిర్వహణ, క్రీడాకారుల అవసరాల కోసం మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.అశోక్ కుమార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మారెడ్డి మాట్లాడుతూ సరైన అవకాశాలు, ప్రోత్సాహం లేక ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి రాలేకపోతున్నారని అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు వాలీబాల్, ఖో-ఖో సెలక్షన్స్, టోర్నమెంట్స్ నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరంపాఠశాల ప్రధానోపాధ్యాయులు



జి.అశోక్ కుమార్ మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని విద్యార్థులు అధిక సంఖ్యలో సెలక్షన్స్‌లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో క్రీడా కార్యక్రమాల నిర్వహణకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన సింగిరెడ్డి పద్మారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల అభివృద్ధికి రాజకీయ,వ్యాపార ప్రముఖులు, దాతలు కూడా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ విద్యాసాగర్, సీనియర్ ఉపాధ్యాయులు పి.వెంకటేశ్వర్, కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి రాజిరెడ్డి,రాము తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్ లైన్ క్లాసులు
## ఐటీ, విద్యా సంస్థలకు పోలీసుల సూచనలు

హైదరాబాద్,హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాల అంచనాలు, గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక ట్రాఫిక్ అడ్వైజరీ ఇచ్చారు. ఈనెల 25వ తేదీ వరకు వాతావరణ పరిస్థితులు, నిమజ్జన ఊరేగింపుల కారణంగా రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఐటీ కంపెనీలు, సంస్థలు, విద్యా సంస్థలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సైబరాబాద్ పరిధిలోని కంపెనీలు, సంస్థలు తమ ఉద్యోగులకు వీలైనంత వరకు మధ్యాహ్నం 2 గంటల తర్వాత దశలవారీగా ఎర్లీ లాగౌట్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. అలాగే శుక్రవారం నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ అవకాశం కల్పించాలని కోరారు.భారీ వర్షాలు, వినాయక నిమజ్జన ఊరేగింపుల సమయంలో రోడ్లపై ప్రయాణం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు మెయిన్ రోడ్లపై ట్రాఫిక్ ఒత్తిడిని కంట్రోల్ చేసేందుకు ఈ సూచనలు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# పునరావాస కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు

### జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వాంచిన రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
### కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటుకు, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందజేసేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, బిసి సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి సోమవారం హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణ, నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు, అటవీ భూముల పరిష్కారాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు విడుదల చేస్తామని జనవరి 2026లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు విడతలవారీగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఇది వరకు విడుదల చేసిన నిధులు కొంతమేరకే భూ నిర్వాసితులకు ఇవ్వడం, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ఖర్చు చేయడం జరిగిందని మిగిలిన చాలా వరకు నిధులు కలెక్టర్ల ఖాతాల్లో జమ ఉన్నాయని, కలెక్టర్ల ఖాతాలలో ఉన్న నిధులను యుద్ధ ప్రాతిపదికన భూములు కోల్పోయిన రైతులకు అందజేసి భూసేకరణ చేపట్టాలని, అదేవిధంగా భూ నిర్వాసితులకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటుకై నిధులు ఖర్చు చేయాలని సూచించారు.డియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ కలెక్టర్లు రైతులతో మాట్లాడి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. అదేవిధంగా రాబోయే యాసంగిలో సాగునీటికి చాలా ఇబ్బందులు ఉన్నాయని, అందువల్ల రైతులు వరి పంట కాకుండా ఇతర ఆరుతడి పంటలు సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గద్వాల నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల పథకాలతో పాటు మల్లమ్మ కుంట రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిమిత్తం రైతులను ఒప్పించి ముందుకెళ్తున్నామన్నారు. భూ సేకరణ పూర్తయిన రైతులకు అవార్డు పాస్ చేసి నిధులు ఖర్చు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు
# జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21,(విజన్ ఆంధ్ర)జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రహదారి భద్రత సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు తగ్గించేందుకు, నివారణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని, వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్లు, ఇతర రోడ్డు భద్రత సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై రంబుల్ స్ట్రిప్స్, లైటింగ్, జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రహదారులపై వాహనాలు నిలపకుండా రహదారులు భవనాలు, పోలీసు శాఖల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలు, పరిమితికి మించి వేగంగా వెళ్లే వాహనాలు, ఫిట్ నెస్ లేని స్కూల్ బస్సులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసు అధికారులు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి చేయడంలో కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో రోడ్డు భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంతాలలో, అంతర్గత రహదారులలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓవర్ లోడింగ్, మితిమీరిన వేగం, డ్రంక్ అండ్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ లపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై సంచరించే పశువులను అందుబాటులో ఉన్న గోశాలకు తరలించాలని, నూతన గోశాల ఏర్పాటుకు భూమిని కేటాయించడం జరిగిందని త్వరితగతిన పనులు చేపట్టి పూర్తి చేయాలని తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలు తగ్గించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో 2026 సంవత్సరంలో ఇప్పటివరకు 429 ప్రమాదాలు జరిగాయని, ఈ ప్రమాదాలలో 95 మంది మృతి చెందారని తెలిపారు. జిల్లాలో ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి కన్నాల ప్రాంతంలో, నస్పూర్ లోని కలెక్టరేట్ కమాన్ ప్రాంతంలో రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నియంత్రణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్య రహిత మంచిర్యాల జిల్లా సాధనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం ఇప్పటి వరకు 63 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 133 మందిని అరెస్టు చేసి 35 మందిని డ్రగ్ డి-అడిక్షన్ కేంద్రాలకు తరలించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లా మాధ్యమిక విద్యాధికారి ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో అబ్నార్మల్ బిహేవియర్ ఉన్న విద్యార్థులను గుర్తించి సంబంధిత ఎస్ హెచ్ ఓ కు సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు మాదకద్రవ్యాల నియంత్రణపై క్విజ్, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించాలని తెలిపారు. విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహించడం, పొగాకు సంబంధిత ఉత్పత్తులను అమ్మడం నిషేధించడం జరిగిందని, ఆ దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెడికల్, ఐటిఐ, ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలలో నిత్యం మాదక ద్రవ్యాల వినియోగంపై విద్యార్థులను గమనిస్తూ మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని మద్యం దుకాణాలు నిర్ణీత సమయానికి మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, బెల్ట్ షాపులను నియంత్రించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంజాయి తదితర మొక్కల సాగు చేసే వారిని గుర్తించాలని తెలిపారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ షాప్ లను నిత్యం పర్యవేక్షించాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులను విక్రయించే షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి అడిక్షన్ కేంద్రాలలో అవసరమైన కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారుఅం

# జూరాల నీళ్లు విడుదల చేయాలని రహదారి దిగ్బంగం చేసిన రైతులు

### రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం తప్పదు
### రైతుల సమస్యలు పట్టని ఎమ్మెల్యే
### బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధరెడ్డి



గద్వాల సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో)రైతులు సాగుచేసిన వరి పంట చేతికి వచ్చే సమయానికి నీరు లేక ఎండిపోయే పరిస్థితి దాపురించిందని వెంటనే కాల్వలకు నీటిని వదిలి రైతులను ఆదుకోవాలని బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం జమ్మిచేడు గ్రామ దగ్గర రైతులు రహదారి దిగ్బంగం చేసి జూరాల నీళ్లు విడుదల చేయాలని రైతుల చేస్తున్న ధర్నాకు మద్దతు గా బిజెపి నాయకులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ ..మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ గతంలో రిజర్వాయర్లు ఏర్పాటు చేయించి జూరాల డ్యాం ద్వారా నీటిని వదిలేందుకు అన్ని ఏర్పాట్లు చేసిన నేడు రిజర్వాయర్లలో నీరు లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రైతులు పంటలు సాగు చేసి సరైన వర్షాలు లేక నీటి కోసం ఎదురుచూస్తున్న ప్రభుత్వం మాత్రం చుక్కనీరు కాలువలకు వదలడం లేదని దీంతో అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని అన్నారు.గద్వాల ఎమ్మెల్యే రైతులు చేసే నిరసనకు ఏమాత్రం స్పందించకుండా వరి పంట ఎందుకు వేశారని ఎదురు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రైతులు పడుతున్న కష్టాలను ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ముఖ్యమంత్రికి కనిపించడం లేదా అని ఆమె ప్రశ్నించారు. రైతులకు వారం లో 3 రోజులు పాటు నీరు వదిలితే వరి పంటకు నీరు సరిపోతుందని వెంటనే నీటిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.5 గంటలు అయినా కూడా జమ్మి చెడు దగ్గర రైతులు ధర్నా విరమించకపోవడంతో అధికారులు వచ్చి 24 గంటలు సమయం ఇవ్వాలని కోరడంతో బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి రైతులతో మాట్లాడి 24 గంటలు నీళ్లు విడుదల చేయని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని రైతులకు భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వేంకట రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి,కౌన్సిలర్ శాలన్న, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, రజక నరసింహ,

# ఎర్రగట్టు గుట్ట గణనాథుడి పూజలో డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ): వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని హన్మకొండ మొదటి డివిజన్ ఎర్రగట్టు గుట్ట సమీపంలోని కిట్స్ కాలేజ్ వద్ద కిట్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన ఘననాథుడిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, భక్తులకు ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక నవరాత్రులు ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలని, ఆ లంబోదరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న కిట్స్ యూత్ అసోసియేషన్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చిర్ర రాము గౌడ్, దేవరకొండ అనిల్, వీసం సురేందర్ రెడ్డి, గరిగే రాజు, డబ్బ శ్రీను మరియు కిట్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నూతన బస్సు వితరణ

గద్వాల సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరోజోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా దాత సహకారంతో నర్సింగ్ కళాశాల విద్యార్థులకు నూతన బస్సు ను మంచి మనసున్న మనిషి 35 లక్షల రూపాయలు వ్యయంతో దాత వితరణ చేశారు.ఎమ్మెల్యే సతీమణి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించి, నూతన బస్సులో ఎమ్మెల్యే దంపతులు విద్యార్థులతో కలిసి ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## కారులో ఊపిరాడక చిన్నారి మృతి

భద్రాద్రి కొత్తగూడెం ద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాద ఘటన జరిగింది. కారు లాక్ అవ్వడంతో ఊపిరాడక నాలుగేళ్ల చిన్నారి మృతి చెందింది. జూలూరుపాడు మండలం వినోభానగర్ గ్రామ సర్పంచ్ నవీన్, ఐశ్వర్య దంపతులకు ఇద్దరు పిల్లలు తన్వితశ్రీ (4), సురక్ష. ఆదివారం స్కూలుకు సెలవు కావడంతో, ఇంటి వద్ద ఆడుకుంటూ లాక్ చేయని కారులో తన్వితశ్రీ ఎక్కింది. కారు ఎక్కగానే కారు లాక్ అవ్వడంతో, కాసేపటికి ఊపిరాడక చిన్నారి స్పృహ తప్పింది. కాసేపటికి కూతురు కనిపించడంలేదని తల్లి చెప్పడంతో ఊరంతా వెతికి, అనుమానంతో కారులో చూడగా స్పృహ తప్పి పడిపోయిన తన్వితశ్రీని గుర్తించి స్థానికులు బయటికి తీసారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు.

# రైతులకు ఉత్తమ సేవలే లక్ష్యం

### డీఏఈఎస్ఐ కోర్సు పూర్తి చేసిన 40 మంది ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్ల పంపిణీ
### రైతులకు శాస్త్రీయ అవగాహనతో సేవలు అందించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచన



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో):ఇన్‌పుట్ డీలర్లు రైతులకు మెరుగైన, శాస్త్రీయ సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. డీఏఈఎస్ఐ (డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఎక్సటెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్పుట్ డీలర్స్) కోర్సును పూర్తి చేసిన జిల్లాకు చెందిన 40 మంది అభ్యర్థులకు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మేనేజ్ ఆధ్వర్యంలో ఎస్ఏఎంఈటీఐ శాస్త్రవేత్తలు, నిపుణులతో నిర్వహించిన ఏడాది కాలం కోర్సులో నేల ఆరోగ్యం, సమగ్ర తెగులు నియంత్రణ, విత్తనాల నిర్వహణ, వ్యవసాయ యంత్రాలు, నీటిపారుదల, రైతులతో సమర్థవంతమైన సమాచార మార్పిడి తదితర అంశాలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. శిక్షణలో పొందిన జ్ఞానాన్ని రైతులకు చేరవేసి, వ్యవసాయ రంగ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.
కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న

### ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బర్దన్



ప్రధాన కార్యదర్శి కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

అలంపూర్ సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఉత్తరాఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆనంద్ బర్దన్ దంపతులు సోమవారం ఆలంపూర్ ఐదవ శక్తిపీఠం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వార్ల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలంపూర్ కు చేరుకున్న ఉత్తరాఖండ్ సిఎస్ దంపతులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆలయ అధికారులు మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలోకి మేళ తాళాలతో తీసుకెళ్లారు. ముందుగా సిఎస్ దంపతులు విఘ్నేశ్వరుని దర్శించుకొని అనంతరం స్వామివారి అభిషేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జోగులాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు క్షేత్ర విశిష్టతను గురించి సిఎస్ దంపతులకు వివరించారు. వేద ఆశీర్వచనం చేసి స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను అందజేశారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ట్రైని డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తిరెడ్డి, ఆలంపూర్ తహసిల్దార్ ప్రభాకర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో బడుగు బలహీన వర్గాలకు సేవ చేయాలి

అయిజ సెప్టెంబర్ 21( విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించడంతో పాటు మరో విద్యార్థి హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన సందర్భంగా మాజీ సైనికుడు ఇటిక్యాల మైరాముడు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం నిర్వహించారు. పులికల్ ప్రభాకర్ స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు సత్యాన్వేష్ (తండ్రి ప్రభాకర్), కళ్యాణ్ రాజ్ (తండ్రి రాజు), గీతిక (తండ్రి రమేష్), అలాగే హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన విద్యార్థి వి.సువాబన్ (తండ్రి వి. రాజు)లను వారి తల్లిదండ్రులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మైరాముడు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దళితులు ఉన్నత విద్యను అభ్యసించాలని, విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఎంబీబీఎస్ సీట్లు సాధించడం విద్యార్థుల కష్టపడి చదివిన తీరుకు నిదర్శనమని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో వైద్యులుగా స్థిరపడిన అనంతరం సమాజంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హెచ్‌సీఎల్ టెక్‌బీకి ఎంపికైన విద్యార్థి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, భవిష్యత్తులో సొంతంగా కంపెనీలు స్థాపించే స్థాయికి చేరుకోవాలని మైరాముడు ఆకాంక్షించారు. కష్టపడి చదివి సీట్లు సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలకు దిశానిర్దేశం చేస్తూ ఉన్నత విలువలతో ముందుకు సాగేలా ప్రోత్సహించిన ప్రజాసంఘాల నాయకులకు, ముఖ్యంగా మాజీ సైనికుడు మైరాముడుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల విజయాన్ని గుర్తించి సన్మానించడం తమలో మరింత ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభుదాసు, అలెగ్జాండర్, ప్రసంగి, ఇమ్మానేలు, బుచ్చన్న, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికిఆభరణాలు అప్పగించి నిజాయితీ చాటుకున్న పాఠశాల సిబ్బంది.



ఊట్కూర్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర) పాఠశాలలో విద్యార్థిని పోగొట్టుకున్న చెవి రింగులను వెతికి పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించి పాఠశాల సిబ్బంది నిజాయితీ చాటుకున్నారు. ఈ సంఘటన ఊట్కూర్ మండల కేంద్రంలోని సీపీఎస్ పాఠశాలలో సోమవారం చోటుచేసుకుంది. ఊట్కూర్ పట్టణంలోని నక్క రామయ్య కాలనీకి చెందిన నక్క సౌమ్య, శ్రావణ్ కుమార్ దంపతుల కుమార్తె భవిష్య సీపీఎస్ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతోంది. నాలుగు రోజుల క్రితం పాఠశాలలో బాలిక చెవికి ఉన్న సుమారు రెండు గ్రాముల బంగారు రింగులు ఎక్కడో పడిపోయాయి. ఇంటికి వెళ్లిన తర్వాత చెవులకు రింగులు లేకపోవడాన్ని గమనించిన తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. దీంతో పాఠశాల హెచ్‌ఎం గురునాథ్, ఉపాధ్యాయుడు సి. గోపాల్, అటెండర్ వెంకటమ్మ ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాలలోని తరగతి గదులు, పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పరిశీలించారు. ఈ క్రమంలో సోమవారం చెవి రింగులు లభించడంతో బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, సుమారు రూ. 30 వేల విలువైన ఆభరణాలను తిరిగి అప్పగించారు. విద్యార్థిని పోగొట్టుకున్న ఆభరణాలను భద్రంగా వెతికి పట్టుకుని తిరిగి అందజేసిన పాఠశాల సిబ్బందిని బాలిక తల్లిదండ్రులు సన్మానించి అభినందించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది చూపిన నిజాయితీ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేసిన

### ఎమ్మెల్యే విజయుడు

అలంపూర్ సెప్టెంబర్ 21( విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అయిజ, మానవపాడు, అలంపూర్ మండలాలకు చెందిన 74 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 74,08,584 విలువైన చెక్కులను అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు విజయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం కింద పెళ్లైన ఆడపడుచులకు రూ. 1,00,116తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే విజయుడు స్పందిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల్లో భాగంగా పెళ్లైన ఆడపడుచులకు తులం బంగారం, మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా హామీలు అమలు కాలేదని విమర్శించారు. రూ. 1,00,116తో పాటు తులం బంగారం హామీని కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, హామీలు నెరవేర్చకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన సమాధానం చెబుతారని ఎమ్మెల్యే విజయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## క్రాకర్స్ షాపులో అగ్నిప్రమాదం, ఒకరి మృతి

చిలకలూరిపేట మండలంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. బొప్పిడి ఆంజనేయ స్వామి గుడిని ఆనుకుని ఉన్న 'కె.ఎస్.ఎస్ క్రాకర్' (ఖూా అతీజీఇ-ఎవతీబ) దుకాణంలో ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో మంటల్లో చిక్కుకుని ఇద్దరు వ్యక్తులు చిక్కుకొనగా, ఒక వ్యక్తి ప్రభుత్వాసుపత్రులకు తరలించగా ఒక గంటలో దుర్మరణం చెందారు. ఇంతటి భయానక వాతావరణం నెలకొని ప్రాణనష్టం జరిగినప్పటికీ, సంబంధిత అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయకుండా కేవలం ప్రేక్షకపాత్ర వహిస్తూ వేడుక చూస్తుండటం పట్ల స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ సీజన్ను కాసుల వర్షంగా మార్చుకునే క్రమంలో వ్యాపారులు కనీస భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేశారు. జాతీయ రహదారిపై వెలసిన ఏ ఒక్క దుకాణంలోనూ కనీస ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించిన దాఖలాలు లేకపోవడం శోచనీయం. భద్రతా ఏర్పాట్లు కేవలం తూతూమంత్రంగానే సాగుతున్నాయని, వాస్తవానికి అక్కడ రక్షణ చర్యలు శూన్యమని ఈ ఘటనే స్పష్టం చేస్తోంది. మరోవైపు, సంబంధిత అగ్నిమాపక శాఖ అధికారుల తీరు తీవ్ర విమర్శలపాలవుతోంది. ముందస్తుగా నామమాత్రపు తనిఖీలు చేసి చేతులు దులుపుకునే అధికారులు.. ఇలాంటి ప్రాణాపాయ ప్రమాదాలు సంభవించినప్పుడు మాత్రమే హడావిడి చేయడం వారి ఘోర వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. కాగా, ప్రమాదంపై సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కళ్లెదుటే మంటలు ఎగసిపడుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వలనే పరిస్థితి మరింత విషమించిందని, తక్షణమే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలి

### సమస్యలపై పత్రికల్లో ప్రచురితమయ్యే వార్తలకు తక్షణమే స్పందించి పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21: ప్రజావాణి ద్వారా అందే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, విజ్ఞప్తుల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టాలని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని సమస్యలకు సంబంధించి వార్తాపత్రికలు, ఇతర మాధ్యమాల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. పత్రికల్లో ప్రచురితమైన సమస్యలను కేవలం వార్తలుగా కాకుండా ప్రజల సమస్యలకు సంబంధించిన ముఖ్యమైన అంశాలుగా పరిగణించి, వాటి వాస్తవ పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో విద్య, వైద్య, గృహ నిర్మాణ తదితర శాఖలకు సంబంధించిన పలు సమస్యలు ప్రజల దృష్టికి వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలకు కారణాలను గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించాలని, మందులు, వైద్య సిబ్బంది, పారిశుధ్యం, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. గృహ నిర్మాణానికి సంబంధించిన సమస్యలు, లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు, గృహ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి వ్యవస్థీకృత కార్యాచరణప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి పరిశీలించి, దాని పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకొని, బాధ్యతను నిర్ణయించుకుని, నిర్ణీత గడువులో పరిష్కరించే విధంగా వ్యవస్థీకృతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఒకే సమస్య పదేపదే ప్రజావాణిలో రావడం లేదా పత్రికల్లో ప్రతికూల వార్తగా ప్రచురితం కావడం జరగకుండా అధికారులు ముందస్తుగా సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా అందేలా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## జనసేన తీర్థానికి వైఎస్ఆర్‌సీపీ సీనియర్ల దూరమా?

ఒంగోలు సెప్టెంబర్ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రాధాన్యం క్రమంగా తగ్గుతున్న క్రమంలో, ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు గుడ్‌బై చెబుతూ కొత్త దారులు వెతుక్కుంటున్నారు. విజయనగరం జిల్లా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేసిన వెంటనే నేరుగా టీడీపీ గూటికి చేరడం చర్చనీయాంశం అయింది. ప్రతిపక్షం నుంచి బయటకు వస్తున్న నేతలకు కూటమి రూపంలో రెండు వేదికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మెజారిటీ నాయకులు జనసేన వైపు చూడకుండా కేవలం తెలుగుదేశం వైపే మొగ్గు చూపడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం జనసేనలో చేరిన తర్వాత లభిస్తుందనుకున్న ప్రాధాన్యత పై రాజకీయ నేతలకు ఉన్న అనుమానాలే. వైఎస్ఆర్‌సీపీ నుంచి బయటకు వచ్చి జనసేన తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. రాయలసీమ , ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న బాలినేని వంటి సీనియర్ నేత జనసేనలో చేరినప్పటికీ, ఆయనకు క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత లభించడం లేదనే అభిప్రాయం ఉంది. పైగా ఒంగోలు పరిసర నియోజకవర్గాల్లో కూటమి భాగస్వామి అయిన టీడీపీ స్థానిక నేతలతో బాలినేనికి తరచూ విభేదాలు రావడం, కూటమి శ్రేణుల మధ్య ఘర్షణలు వాతావరణం నెలకొనడం వంటివి ఆయనకు మరింత ఇరకాటంగా మారాయి. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ విషయంలో అనుసరిస్తున్న కఠినమైన ఫిల్టరింగ్ విధానం కూడా ఈ వలసల వేగాన్ని తగ్గించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చే వారి విషయంలో పవన్ జాగ్రత్తలు వహిస్తున్నారు. గతంలో జనసేనను, పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా తీవ్రస్థాయిలో విమర్శించిన వైఎస్ఆర్‌సీపీ నేతలను, ,నియోజకవర్గాల్లో వివాదాస్పద ఇమేజ్ ఉన్న వారిని పార్టీలోకి చేర్చుకోవడానికి ఆయన సుముఖంగా లేరు. దీంతో పార్టీలోకి రావాలని ఆశపడే నేతలకు కనీసం గ్రీన్ సిగ్నల్ కూడా లభించని పరిస్థితి నెలకొంది. అధికారిక ప్రాధాన్యత , నియోజకవర్గాల్లో పట్టు సాధించే క్రమంలో టీడీపీయే సరైన వేదిక అని జంపింగ్ నేతలు భావిస్తున్నారు. పాత వైఎస్ఆర్‌సీపీ నేతలకు నియోజకవర్గ స్థాయి వ్యవస్థలపై, అధికారులపై ప్రభావం చూపగలిగే బలమైన కేడర్ అవసరం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన యంత్రాంగం ఉంది. జనసేన ఓటు బ్యాంకు బలమైనదే అయినప్పటికీ, నియోజకవర్గంలో రాజకీయం నడపాలంటే టీడీపీ అధికారిక చత్రం కింద ఉండటమే రక్షణ అని సీనియర్ నాయకులు లెక్కింపులు వేస్తున్నారు. జనసేన అంతర్గత నిర్మాణం, నిర్ణయాల ప్రక్రియ కూడా ఇక్కడ ఒక అంశంగా మారింది. పవన్ కళ్యాణ్ చుట్టూ ఉన్న కోటరీ , పరిమితమైన పార్టీ పదవుల కేటాయింపు వల్ల, కొత్తగా చేరే వైఎస్ఆర్‌సీపీ మాజీ సీనియర్లకు సముచిత స్థానం దక్కుతుందా లేదా అనే సంశయం ఉండిపోయింది. బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతాన్ని చూసిన తర్వాత చాలామంది వైఎస్ఆర్‌సీపీ సీనియర్లు జనసేనలోకి వెళ్లి మూలన పడేకంటే, నేరుగా టీడీపీలోకి వెళ్లి తమ ఉనికిని చాటుకోవడమే మేలు అనే ముగింపునకు వచ్చినట్లు కనిపిస్తోంది. ఈ పరిణామాలు క్షేత్రస్థాయిలో జనసేన విస్తరణకు కొంత అడ్డంకిగా మారినప్పటికీ, స్వచ్ఛమైన ఇమేజ్ ఉన్నవారినే పార్టీలోకి తీసుకోకూడదనే పవన్ కళ్యాణ్ వ్యూహం సుదీర్ఘకాలంలో పార్టీ సిద్ధాంతానికి మేలు చేస్తుందని జనసేన వర్గాలు వాదిస్తున్నాయి. అయితే, ప్రతిపక్ష వైఎస్ఆర్‌సీపీ బలహీనపడుతున్న ఈ కీలక సమయంలో వలసొచ్చే బలమైన నేతలను ఆకర్షించడంలో జనసేన వెనుకబడితే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని నిర్మించుకోవడం ఆ పార్టీకి అతిపెద్ద సవాలుగా మారే అవకాశముంది.

## అత్యల్పంగా కృష్ణా నీటిని వాడింది కాంగ్రెస్ ప్రభుత్వమే

**-పాలమూరు రైతులను దారుణంగా మోసం చేసిన సీఎం రేవంత్**

**-ఏపీకి 100 టీఎంసీలు తరలించి జూరాల ఆయకట్టుకు అన్యాయం**

**-ఎల్‌నినో పేరుతో డ్రామాలు..**

**-విద్యుత్ కోతలతో కర్షకుల -- అరిగోసుబీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు**

**-వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెం**బర్ 19 (విజన్ ఆంధ్ర)పాలమూరు బిడ్డగా చెప్పుకొనే సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే అత్యల్పంగా కృష్ణా నది నీటిని వాడుకుని, ఈ ప్రాంత రైతులను దారుణంగా మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం కొల్లాపూర్ లో మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి అంత్యక్రియలకు హాజరైన కేటీఆర్, తిరుగు ప్రయాణంలో పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ కరెంట్ కష్టాలపై సబ్‌స్టేషన్ వద్ద రైతులతో, సిబ్బందితో మాట్లాడి సరఫరా వేళలపై వివరాలు ఆరా తీశారు. అనంతరం పెబ్బేరులోని అంబేద్కర్ చౌరస్తా నుంచి సుభాష్ చౌరస్తా వరకు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఆ తర్వాత వనపర్తి మార్గంలో ఉన్న పీజేపీ లెఫ్ట్ కెనాల్‌ను పరిశీలించి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కరుణశ్రీ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**ఃఏపీకి నీళ్లిచ్చి.. స్థానిక రైతులను ఎండబెట్టారు**

తన రాజకీయ గురువు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి కోరిక మేరకే శ్రీశైలం నుంచి 100 టీఎంసీల నీటిని ఏపీకి ఇచ్చారని కేటీఆర్ ఆరోపించారు. జూరాలలో నీళ్లు పుష్కలంగా ఉన్నప్పటికీ చివరి దశలో కేవలం 18 టీఎంసీలు మాత్రమే ఇచ్చి పాలమూరు రైతులను తీవ్రంగా దగా చేశారన్నారు. "తొక్కుకుంటూ వచ్చా" అన్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు పాలమూరు రైతులను పండబెట్టారని ఎద్దేవా చేశారు. జూరాల, ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల్లో సమృద్ధిగా నీళ్లున్నా.. 'ఎల్‌నినో' నెపంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తోందని మండిపడ్డారు. చివరికి సీఎం సొంత ఊరైన కొండారెడ్డిపల్లెలో కూడా రైతులు విద్యుత్ లేక రోడ్డెక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఃముందుచూపు లేని కాంగ్రెస్ పాలనబీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో కృష్ణా నీటిలో 30 శాతం వరకు వాడుకున్నామని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వం వల్ల నేడు జూరాల్ల, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు ఎండిపోయే దుస్థితికి వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక రాష్ట్రాలు స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుంటే, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు ముందుచూపే లేదన్నారు. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష కోట్లతో ఆలమట్టి ఆనకట్ట ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు సిద్ధమవుతుంటే, ఇక్కడి ప్రభుత్వం ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. కృష్ణా జలాల్లో పాలమూరుకు రావాల్సిన న్యాయమైన వాటా దక్కేవరకూ బీఆర్ఎస్ ఊరుకోదని, కేసీఆర్ అండతో చివరి బొట్టు వరకూ పోరాడతామని స్పష్టం చేశారు.

**ఃపాలమూరు-రంగారెడ్డికి కేసీఆరే శ్రీకారం**

ఉమ్మడి పాలమూరులో పెండింగ్ ప్రాజెక్టులను పరుగులు పెట్టించి, చెరువులను నింపి, చెక్ డ్యామ్ ద్వారా జలకళ తెచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ ప్రాంతానికి శాశ్వత ప్రయోజనం చేకూర్చే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని 90 శాతం పూర్తి చేసి, నార్లాపూర్ వద్ద పంప్‌ను కూడా ప్రారంభించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఃఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డిలతో పాటు పలువురు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుగరాజపట్నంలో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్

ఒంగోలఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే దిశగా మరో భారీ ప్రాజెక్టు రాష్ట్రానికి రాబోతోంది. తిరుపతి జిల్లా పరిధిలోని దుగరాజపట్నంలో అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటుకు ఽంద్ర రక్షణ రంగ దిగ్గజ సంస్థ మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సిద్ధమైంది. రాబోయే 5 నుంచి 7 ఏళ్ల కాలపరిమితిలో దాదాపు 15,000 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దుగరాజపట్నం పోర్టు కల ఎట్టకేలకు భారీ నౌకా నిర్మాణ కేంద్రంగా సాకారం కానుండటం రాష్ట్ర పారిశ్రామిక రంగానికి పెద్ద ముందడుగుగా మారింది. ఈ భారీ ప్రాజెక్టు ఏర్పాటు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏకంగా 45,000 మంది నిరుద్యోగ యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఇంజనీరింగ్, మెరైన్ టెక్నాలజీ, వెల్డింగ్, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో నైపుణ్యం కలిగిన స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. అంతేకాకుండా షిప్‌యార్డ్ అనుబంధంగా వందలాది ఎంఎస్‌ఎంఈ యూనిట్లు, అనుబంధ విడిభాగాల పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో కొలువుదీరనుండటంతో రాయలసీమ ముఖద్వారమైన తిరుపతి, నెల్లూరు జిల్లాల రూపురేఖలు మారనున్నాయి. మజగావ్ డాక్‌ను రాష్ట్రానికి ఆకర్షించడంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక చర్యలు సత్ఫలితాలనిచ్చాయి. రక్షణ నౌకలు, జలాంతర్గాముల నిర్మాణంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన మజగావ్ డాక్.. పెద్ద ఎత్తున కమర్షియల్ షిప్‌బిల్డింగ్ రంగంలోకి అడుగుపెట్టేందుకు దుగరాజపట్నం భౌగోళిక పరిస్థితులు, తీరప్రాంతం అత్యంత అనుకూలమైనవని గుర్తించింది. ఏపీ మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ జరిపిన సంప్రదింపులు కొలిక్కి రావడంతో, ఈ నెల 20న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో రూ. 15,000 కోట్ల పెట్టుబడి అవగాహన ఒప్పందం పై సంతకాలు చేసేందుకు రంగం సిద్ధమైంది.

# పెబ్బేరు 'మార్కెట్' పీఠం బీసీలకేనా?

## శాంతియుత పద్ధతిలోనే సాగునీటి సమస్యలను విన్నవించాలి

### జూరాల ఎడమ కాలువను పరిశీలించిన జిల్లా ఎస్పీ సునిత రెడ్డిశాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు



వనపర్తి జిల్లా జూరాల ఆయకట్టు పరిధిలోని రైతులు తమ సాగునీటి సమస్యలను ప్రజాస్వామ్య, శాంతియుత పద్ధతిలోనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి సూచించారు. సోమవారం జూరాల డ్యామ్ వద్ద ఉన్న ఎడమ కాలువ ప్రాంతాన్ని ఎస్పీ స్వయంగా పరిశీలించి క్షేత్రస్థాయి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులను సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కారానికి పోలీసు శాఖ తరఫున తగిన సహకారం అందిస్తామని తెలిపారు. నిరసనలు, విజ్ఞప్తుల పేరుతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు వ్యవస్థకు రైతులు, స్థానికులు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు - కలెక్టర్ బోర్ఖడే హేమంత్ వాసుదేవరావు.



## వినాయక విగ్రహా నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోండి : ప్రేమ్ కుమార




మల్కాజిగి, గణనా థుని ఆశీస్సులతో మల్కాజిగిరి నియోజక వర్గం ప్రజలు చల్లగా ఉండాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ ఆకాంక్షించారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్పరిధిలోని బిజెఆర్ నగర్ లో కాలనీవాసులు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఆయన సంద ర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తి భావాన్ని చాటుతున్నాయన్నారు. ఇదే ఉత్సాహంతో వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులుబాబు, సత్యనారాయణ, సంపత్ రావు, నిర్వాహ కులు రాహుల్, శశాంక్, సిద్ధాంత్, రామకృష్ణ, రాము,లఖన్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## మండుతున్న కూరగాయల ధరలు

విజయవాడ, సెప్టెంబర్ 19,సామాన్యులపై నిత్యావసర సరుకుల భారం పడుతోంది. ఇప్పటికే షుగర్ ధరలు పెరగ్గా.. ఇప్పుడు కూరగాయల ధరలు కూడా పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా ఉల్లిపాయల ధరలు ఘాటెక్కిస్తున్నాయి. ధరలు ఒక్కసారిగా కొండెక్కాయి. కొద్ది రోజుల క్రితం కిలో ఉల్లి రూ.20కే లభించగా.. ఇప్పుడు ఏకంగా రూ.60కి చేరుకుంది. కొద్ది రోజుల వ్యవధిలోనే రూ.40 పెరగడం సామాన్యులకు భారమనే చెప్పవచ్చు. ఎల్‌నీవో ప్రభావంతో పంట ఉత్పత్తి లేకపోవడం, తెగుళ్లు, ఇతర కారణాల వల్ల డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా లేకపోవడంతో ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ధరలు ఇలాగే కొనసాగే అవకాశముందని, రానున్న రోజుల్లో పెరిగే అవకాశముందని అంచనాలు వేస్తున్నారు. కిలో ఉల్లి రూ.100కి చేరుకున్నా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. గతంలో పలుమార్లు ఉల్లి సెంచరీ కొట్టింది. ఇప్పుడు కూడా అదే తరహాలో పరిస్థితులు రానున్నాయని అంటున్నారు. దీంతో సామాన్యులు ఉ ల్లిని చూస్తే బెంబేలెత్తిపోతున్నారు. హైదరాబాద్‌లోని రైతు బజార్లలో ఉల్లిపాయల ధరలు పెరిగాయి. నగరంలోని రైతు బజార్లలో కిలో ఉల్లి రూ.54 పలుకుతోంది. ఇక కిలో టమాట రూ.17. వంగ రూ.28, బెండకాయ రూ.35, పచ్చిమిర్చి రూ.40, క్యాలీఫ్లవర్ రూ.21, క్యాబేజీ రూ.15, క్యారెట్ రూ.50, దొండకాయ రూ.35, ఆలు రూ.17, సొరకాయ రూ.9, పొట్లకాయ రూ.15, బీన్స్ రూ.60, గోరుచిక్కుడు రూ.28, చిక్కుడుకాయ రూ.40, దోసకాయ రూ.28, బీరకాయ రూ.32, కాకరకాయ రూ.32, చామగడ్డ రూ.28, కీరదోస రూ.40, క్యాప్సికం రూ.41, బీట్ రూట్ రూ.35, కందగడ్డ రూ.35, చిలగడదుంప రూ.35, మామిడి రూ.45, మునగ రూ.45 పలుకుతోంది.విజయవాడలో కిలో ఉల్లి రూ. 55కు లభిస్తున్నాయి. ఇక వంకాయలు రూ.22, టమాటా రూ.26, బెండకాయ రూ.18, పచ్చిమిర్చి రూ.30, కాకర రూ.32, బీర రూ.30, క్యాలీఫ్లవర్ రూ.35, క్యాబేజీ రూ.24, క్యారెట్ రూ.48, దొండకాయ

### పోటీలో పలువురు కీలక నేతలుఉత్సాహపడుతున్న రాజకీయసమీకరణలుముగిసిన పాలకవర్గం పదవీకాలం



వనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో నూతన పీఠం ఎవరికి దక్కుతుందనే అంశం నియోజకవర్గ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని దక్కించుకునేందుకు అధికార పార్టీకి చెందిన కీలక నేతలు తీవ్రంగా పోటీ పడుతున్నారు. గత పాలకవర్గం గడువు పూర్తికావడంతో నూతన కమిటీ నియామకానికి సంబంధించిన ప్రక్రియపై ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పీఠం ఆశావహుల జాబితా రోజురోజుకూ పెరుగుతోంది.

**బీసీ సామాజికవర్గానికి మొగ్గు?** ప్రాంతీయ రాజకీయాలు, సామాజిక సమీకరణలను పరిగణనలోకి తీసుకుంటే ఈసారి పెబ్బేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిని బీసీ సామాజికవర్గానికి కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నియోజకవర్గంలో బీసీ వర్గాల ప్రాతినిధ్యం పెంచడంతో పాటు, సుదీర్ఘకాలంగా పార్టీ కోసం కష్టపడిన నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. స్థానిక సమీకరణాల దృష్ట్యా బీసీ వర్గానికి చెందిన నాయకుడికి ఛైర్మన్ పీఠం కట్టబెడితే పార్టీకి రాజకీయంగా కలిసివస్తుందని పలువురు విశ్లేషిస్తున్నారు.

**నాయకుల హోరాహోరీ ప్రయత్నాలు** మార్కెట్ ఛైర్మన్ పదవి రేసులో నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులతో పాటు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న యువ నేతలు కూడా ఉన్నారు. ఆశావహులు స్థానిక ఎమ్మెల్యేతో పాటు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, పార్టీ సీనియర్ నాయకులను కలిసి తమకే పదవి కేటాయించాలని అర్జీలు ఇస్తున్నారు. పార్టీలోని వివిధ వర్గాలను సమన్వయం చేస్తూ, భవిష్యత్ రాజకీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బలమైన, ప్రజాదరణ ఉన్న నాయకుడికి బాధ్యతలు అప్పగించాలని నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.

తుది నిర్ణయంపై ఉత్కంఠఏళ్ల తరబడి పార్టీ సేవలకే పరిమితమైన సీనియర్లు తమకు ఈసారైనా మార్కెట్ పీఠం ఇచ్చి గౌరవించాలని కోరుతుండగా, యువ నాయకులు సైతం తమ అనుచరగణంతో కలిసి ప్రతిపాదనలు పంపుతున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని వీలైనంత త్వరగా ప్రకటించేందుకు ప్రభుత్వం ముమ్మర కసరత్తు చేస్తోంది. సామాజిక సమీకరణాల ఆధారంగా తుది నిర్ణయం తీసుకుంటారా లేదా స్థానిక నేతల సిఫార్సులకే ప్రాధాన్యత ఇస్తారా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టం కానుంది.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో పెండింగ్ హియరింగ్స్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభివనపర్తి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 21 (విజన్ ఆంధ్ర) ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా జారీ చేసిన నోటీసులకు సంబంధించిన పెండింగ్ హియరింగ్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ఓటర్ల వివరాలతో తుది ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం చేయాలన్నారు.

సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్ రెడ్డి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా 'నో మాపింగ్', 'అనామోలీస్' కింద జారీ చేసిన నోటీసుల పెండింగ్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు విచారణను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. విచారణకు హాజరైన ఓటర్ల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. 'అదర్స్' కేటగిరీకి చెందిన దరఖాస్తులను



పూర్తిస్థాయిలో పరిశీలించి తుది జాబితా ప్రచురణకు పంపాలని ఆదేశించారు.

ఇటీవల నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల్లో వచ్చిన ఫారం-6 (కొత్త నమోదు), ఫారం-7 (పేర్ల తొలగింపు), ఫారం-8 (సవరణలు, చిరునామా మార్పు) దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి ఎలాంటి పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లలో అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ బోర్ఖడే హేమంత్ వాసుదేవరావు.




ములుగు సెప్టెంబర్ 21వినాయక నిమజ్జన ఏర్పాట్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. ఈ నెల 23న జరగనున్న నిమజ్జనంపై సోమవారం అదనపు కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లోతును ముందే అంచనా వేసి బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాల నివారణకు గజ ఈతగాళ్లను, వైద్య బృందాలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి శాంతియుతంగా నిమజ్జనం పూర్తయ్యేలా చూడాలన్నారు.

## కల్వకుర్తిలో పర్యావరణ పరిరక్షణకు నిదర్శనం...

## కనువిందు చేస్తున్న అష్ట ఋషి మహా మట్టి గణపతి

### కాశీ విశ్వనాథ్ యువసేన స్ఫూర్తిదాయక నిర్ణయం.. దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి డా. అనురాధ, డా. హరికాంత్ రెడ్డి.. యువసేనకు ప్రశంసల వెల్లువ

తెలంగాణ స్టేట్ సెప్టెంబర్ 21: వినాయక చవితి అంటేనే భక్తి, పర్యావరణ స్పృహ రెండూ ఉట్టిపడాలి అని నిరూపిస్తోంది కల్వకుర్తి పట్టణం. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు కాశీ విశ్వనాథ్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అష్ట ఋషి మహా మట్టి గణపతి ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారిందిసాధారణంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో చెరువులు కలుషితం అవుతుండగా, పూర్తిగా సహజసిద్ధమైన మట్టితో, అష్ట ఋషుల విగ్రహాలతో కూడిన ఈ మహా గణపతిని ఏర్పాటు చేయడం ద్వారా యువసేన యువకులు సమాజానికి గొప్ప సందేశం ఇస్తున్నారు. ఈ విగ్రహం యొక్క కళాత్మకత, విశిష్టత భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది.ప్రముఖుల సందర్శన – యువసేనకు అభినందనలు:ఈ విషయం తెలుసుకున్న అచ్చంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి, అమ్రాబాద్ జడ్పీటీసీ డాక్టర్ అనురాధ, ప్రముఖ యెన్నం హాస్పిటల్ అధినేత డాక్టర్ హరికాంత్ రెడ్డి సోమవారం స్వామివారిని దర్శించుకున్నారు. వేద మంత్రాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా



అష్ట ఋషి మహా గణపతి విశిష్టతను, మట్టి గణపతిని పూజించడం వల్ల పర్యావరణానికి కలిగే మేలును కమిటీ సభ్యులు ఆనంద్ గౌడ్, సాయి, హరీష్, శశి, వరుణ్, శివ వారికి వివరించారు. దీనికి స్పందించిన డా. అనురాధ మాట్లాడుతూ... "పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి గణపతిని పెట్టినందుకు కాశీ విశ్వనాథ్ యువసేన సభ్యులను మనస్ఫూర్తిగా మెచ్చుకుంటున్నాను. ప్రతి ఒక్కరూ మట్టి గణపతులనే పూజించి, ప్రకృతిని కాపాడుకోవాలి" అని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు డా. అనురాధ, డా. హరికాంత్ రెడ్డి లను ప్రత్యేక పూజలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువసేన సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

## లోకల్ పోల్స్ కు కాంగ్రెస్ రెడీ...

విజయవాడ, సెప్టెంబర్ 21, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘకాలంగా సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను వేదికగా చేసుకుని పూర్వవైభవం సాధించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సారథ్యంలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి పునర్నిర్మించే క్రమంలో 10 మంది సీనియర్ నేతలతో కూడిన రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ని ఏర్పాటు చేయడం ఆసక్తికరంగా మారింది. ఈ కమిటీకి సీడబ్ల్యూసీ సభ్యుడు, మాజీ పీసీసీ చీఫ్ ఎన్. రఘువీరారెడ్డిని ఛైర్మన్‌గా, మాజీ కేంద్ర మంత్రి జేడీ శీలంను కన్వీనర్‌గా నియమించడం ద్వారా కాంగ్రెస్ తన పాత కాపులను, అనుభవజ్ఞులను మళ్లీ ప్రధాన స్రవంతిలోకి తెచ్చేందుకు తగిన వేదికను సిద్ధం చేసింది. ఈ తాజా నియామకాల్లో ప్రధానంగా ఆకట్టుకుంటున్న అంశం రఘువీరారెడ్డి రీ-ఎంట్రీ. రాష్ట్ర విభజన అనంతరం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పీసీసీ అధ్యక్షుడిగా పార్టీని నడిపిన ఆయన, గత కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ ఆధ్యాత్మిక, వ్యవసాయ కార్యక్రమాలకే పరిమితమయ్యారు. అయితే, రాయలసీమతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివాదరహిత నాయకుడిగా, సౌమ్యుడిగా ఆయనకున్న మంచి పేరును వాడుకోవాలని ఏఐసీసీ భావించింది. బిసి, యాదవ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ నేతగా, ఉమ్మడి ఏపీలో కీలక మంత్రిత్వ శాఖలు నిర్వహించిన రఘువీరారెడ్డి నాయకత్వం.. సైలెంట్‌గా ఉన్న పాత కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపే అవకాశం ఉంది. ఈ 10 మంది సభ్యుల కమిటీ ప్రాథమిక విధి కేవలం టికెట్ల కేటాయింపు లేదా కార్యాలయ వ్యవహారాలకే పరిమితం కాదు. సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, తులసిరెడ్డి, షేక్ మస్తాన్ వలి వంటి దిగ్గజాలతో కూడిన ఈ బృందం త్వరలోనే జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టనుంది. గత కొన్నేళ్లుగా వైసీపీ, టీడీపీల వైపు వెళ్లిన ద్వితీయ శ్రేణి నేతలను, కాంగ్రెస్‌తో అనుబంధం ఉన్న పాత కుటుంబాలను పరామర్శించడం, తీవ్ర అసంతృప్తితో ఉన్న క్షేత్రస్థాయి శ్రేణులను తిరిగి సొంత గూటికి రప్పించడమే ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. రాజకీయ సమీకరణాల పరంగా చూస్తే, ప్రస్తుతం ఏపీలో తీవ్రమైన అధికార-ప్రతిపక్ష పోరు నెలకొంది. ఓవైపు వైఎస్ఆర్‌సీపీ తమ అభ్యర్థులను నిలబెట్టేందుకు కష్టపడుతున్న తరుణంలో, మరోవైపు కూటమి ప్రభుత్వంపై ఉండే సహజ వ్యతిరేకతను లేదా తటస్థ ఓటు బ్యాంకును ఆకర్షించడానికి కాంగ్రెస్‌కు ఇది అనుకూల సమయం. స్థానిక సంస్థల పోరులో పంచాయతీ, మండల, మున్సిపల్ స్థాయిలో బహుముఖ పోటీని సృష్టించడం ద్వారా, రాష్ట్రంలో కనీసం 10 నుండి 15 శాతం ఓటు బ్యాంకును తిరిగి సాధించవచ్చని పార్టీ అంచనా వేస్తోంది. వైఎస్సార్ వారసత్వం కార్డ్‌ను షర్మిల వాడుతుండగా, పాత కాంగ్రెస్ పునాదుల ను రఘువీరా బృందం బలోపేతం చేసే ప్రయత్నం చేస్తోంది.కాంగ్రెస్ బాటలో సవాళ్లు తక్కువగానేవిమీ లేవు. క్షేత్రస్థాయిలో పార్టీకి ఆర్థికంగా, అంగబలంతో అండగా నిలిచే నాయకత్వం దాదాపు కనుమరుగైంది. ఎన్నికల నిర్వహణ వ్యయం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, గెలుపు గుర్రాలను వెతికి పట్టుకోవడం ఈ కమిటీకి అతిపెద్ద అగ్నిపరీక్ష. అలాగే రఘువీరారెడ్డి సుదీర్ఘ విరామం తర్వాత క్షేత్రస్థాయిలో ఎంతవరకు పర్యటించి, నేతలలో ఆత్మవిశ్వాసాన్ని నింపగలరనేది కూడా కీలకం. ఏది ఏమైనా, సరైన వ్యూహం లేకుండా ఎన్నికలకు వెళ్లే విధానానికి స్వస్తి పలికి, ముందుగానే పక్కా కసరత్తు ప్రారంభించడం కాంగ్రెస్ సాధించిన సానుకూల పరిణామంగానే చెప్పాలి.

## జనసేన తీర్థానికి వైఎస్ఆర్‌సీపీ సీనియర్ల దూరమా?

ఒంగోలు సెప్టెంబర్ 21,ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రాధాన్యం క్రమంగా తగ్గుతున్న క్రమంలో, ఆ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు గుడ్‌బై చెబుతూ కొత్త దారులు వెతుక్కుంటున్నారు. విజయనగరం జిల్లా జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వైఎస్ఆర్‌సీపీకి రాజీనామా చేసిన వెంటనే నేరుగా టీడీపీ గూటికి చేరడం చర్చనీయాంశం అయింది. ప్రతిపక్షం నుంచి బయటకు వస్తున్న నేతలకు కూటమి రూపంలో రెండు వేదికలు అందుబాటులో ఉన్నప్పటికీ, మెజారిటీ నాయకులు జనసేన వైపు చూడకుండా కేవలం తెలుగుదేశం వైపే మొగ్గు చూపడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పరిస్థితికి ప్రధాన కారణం జనసేనలో చేరిన తర్వాత లభిస్తుందనుకున్న ప్రాధాన్యత పై రాజకీయ నేతలకు ఉన్న అనుమానాలే. వైఎస్ఆర్‌సీపీ నుంచి బయటకు వచ్చి జనసేన తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోంది. రాయలసీమ , ప్రకాశం జిల్లా రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న బాలినేని వంటి సీనియర్ నేత జనసేనలో చేరినప్పటికీ, ఆయనకు క్షేత్రస్థాయిలో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత లభించడం లేదనే అభిప్రాయం ఉంది. పైగా ఒంగోలు పరిసర నియోజకవర్గాల్లో కూటమి భాగస్వామి అయిన టీడీపీ స్థానిక నేతలతో బాలినేనికి తరచూ విభేదాలు రావడం, కూటమి శ్రేణుల మధ్య ఘర్షణలు వాతావరణం నెలకొనడం వంటివి ఆయనకు మరింత ఇరకాటంగా మారాయి. జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ విషయంలో అనుసరిస్తున్న కఠినమైన ఫిల్టరింగ్ విధానం కూడా ఈ వలసల వేగాన్ని తగ్గించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలోకి వచ్చే వారి విషయంలో పవన్ జాగ్రత్తలు వహిస్తున్నారు. గతంలో జనసేనను, పవన్ కళ్యాణ్‌ను వ్యక్తిగతంగా తీవ్రస్థాయిలో విమర్శించిన వైఎస్ఆర్‌సీపీ నేతలను, ,నియోజకవర్గాల్లో వివాదాస్పద ఇమేజ్ ఉన్న వారిని పార్టీలోకి చేర్చుకోవడానికి ఆయన సుముఖంగా లేరు. దీంతో పార్టీలోకి రావాలని ఆశపడే నేతలకు కనీసం గ్రీన్ సిగ్నల్ కూడా లభించని పరిస్థితి నెలకొంది. అధికారిక ప్రాధాన్యత , నియోజకవర్గాల్లో పట్టు సాధించే క్రమంలో టీడీపీయే సరైన వేదిక అని జంపింగ్ నేతలు భావిస్తున్నారు. పాత వైఎస్ఆర్‌సీపీ నేతలకు నియోజకవర్గ స్థాయి వ్యవస్థలపై, అధికారులపై ప్రభావం చూపగలిగే బలమైన కేడర్ అవసరం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన యంత్రాంగం ఉంది. జనసేన ఓటు బ్యాంకు బలమైనదే అయినప్పటికీ, నియోజకవర్గంలో రాజకీయం నడపాలంటే టీడీపీ అధికారిక చత్రం కింద ఉండటమే రక్షణ అని సీనియర్ నాయకులు లెక్కింపులు వేస్తున్నారు. జనసేన అంతర్గత నిర్మాణం, నిర్ణయాల ప్రక్రియ కూడా ఇక్కడ ఒక అంశంగా మారింది. పవన్ కళ్యాణ్ చుట్టూ ఉన్న కోటరీ , పరిమితమైన పార్టీ పదవుల కేటాయింపు వల్ల, కొత్తగా చేరే వైఎస్ఆర్‌సీపీ మాజీ సీనియర్లకు సముచిత స్థానం దక్కుతుందా లేదా అనే సంశయం ఉండిపోయింది. బాలినేని శ్రీనివాసరెడ్డి ఉదంతాన్ని చూసిన తర్వాత చాలామంది వైఎస్ఆర్‌సీపీ సీనియర్లు జనసేనలోకి వెళ్లి మూలన పడేకంటే, నేరుగా టీడీపీలోకి వెళ్లి తమ ఉనికిని చాటుకోవడమే మేలు అనే ముగింపునకు వచ్చినట్లు కనిపిస్తోంది.

## గౌరవెల్లి కెనాల్ భూ సేకరణ ప్రక్రియ తొందరగా పూర్తి చేయాలని అధికారులనుఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి21 సెప్టెంబర్ (విజన్ ఆంధ్ర)గౌరవెల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ ప్రక్రియ వేగంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణపై రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ బాధ్యతలు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజులు జిల్లా కలెక్టర్లు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిరాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సందర్భంగామంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే 250 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని, భూ సేకరణ ప్రక్రియ ప్రారంభమై, రైతులు కూడా భూమిని ఇవ్వడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. త్వరగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ పూర్తయితే కాల్వలను నిర్మించడానికి ఆల్రెడీ టెండర్ ప్రక్రియ కూడా చేపట్టాము కాబట్టి రెవెన్యూ అధికారులు రైతులను సంప్రదించి త్వరగా భూసేకరణ పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ భూసేకరణ వేగంగా జరిగేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సేకరించిన భూమిలో కాలువల నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లను కూడా ముందస్తుగా చేసుకోవాలనిఅన్నారు.లిఅదేవిధంగా తపాస్పల్లి రిజర్వాయర్ పెండింగ్ భూసేకరణ కూడా వేగంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. హేమావతి మాట్లాడుతూ జిల్లాలో గౌరవెల్లి ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్, మరియు తపాస్ పల్లి రిజర్వాయర్ ల పెండింగ్ భూసేకరణ ప్రక్రియ వేగన జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారుల పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసిన జిల్లా ముదిరాజ్ మహాసభ నాయకులు



గద్వాల సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ని సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల ముదిరాజ్ మహాసభ గౌరవ అధ్యక్షులు ర్యాలంపాడు నర్సింహ ఆధ్వర్యంలో డైరెక్టర్స్ కొత్తపాలెం సురేష్, రేకులపల్లి సవరన్న, ఓబులోనిపల్లి గోవిందు, జిల్లెడబండ పరుశురాములు, తదితరులు మంత్రి కి శాలువాతో సత్కరించారు. అనంతరం జిల్లాలో ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, సంఘం అభివృద్ధికి సంబంధించిన అంశాలపై మంత్రి గారికి వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి గారు సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే

### విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించిన ఎమ్మెల్యే



మంచిర్యాల జిల్లా ప్రతినిధి 21,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తన జన్మదినోత్సవం ను సోమవారం విద్యార్థుల సమక్షంలో జరుపుకున్నారు. స్థానిక బాయ్స్ హై స్కూల్లో విద్యార్థులతో కలిసి సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా అందిస్తున్న నాణ్యమైన ఉచిత అల్పాహారాన్ని (టిఫిన్) ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్వయంగా విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి టిఫిన్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల మధ్య నా జన్మదినాన్ని జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని, విద్యార్థుల ఆరోగ్యం,విద్యాభివృద్ధికి ఎల్లప్పుడూ నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. విద్యార్థులతో కలిసి ఆత్మీయంగా గడిపిన ఈ సందర్భం మరింత ప్రత్యేకంగా నా జీవితంలో మరువలేని రోజు అని పేర్కొన్నారు. కాగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, కార్పొరేటర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర బ్యూరో)ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా నిర్దేశిత గడువులోగా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ స్వయంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలను విన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. శాఖల వారీగా పెండింగ్లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, పరస్పర సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు సత్వర న్యాయం అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజావాణిలో ప్రధానంగా విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఆసరా పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. వికలాంగులకు కోటా కంటే అధికంగా డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కేటాయించడంతో పాటు ప్లంబింగ్, నీటి సరఫరా, వీధి దీపాల సమస్యలను సత్వరం పరిష్కరించినందుకు హ్యాండిక్యాప్ హెల్పింగ్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలెక్టర్ రాజర్షి షాకు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ సందర్భంగా కలెక్టర్ కలెక్టర్ను శాలువాతో సత్కరించి, ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, డీఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, డీఆర్డీఏ అధికారి రవీందర్ వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర )కుడా పరిధిలో ఉన్న మండలాల్లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగంగా రిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవిఅన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కుడా పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పురోగతిపై అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయా మండలాల వారీగా పెండింగ్ లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. దరఖాస్తుదారులు పోర్టల్ లో అప్ లోడ్ చేసిన పత్రాలు, క్షేత్రస్థాయిలో అధికారులు స్థల పరిశీలన చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కర చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కుడా సీపీవో అజిత్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించాలి డీజేలకు అనుమతి లేదు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు దహేగాం ఎస్సై సీహెచ్ రమేష్

దహేగాం, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): వినాయక చవితి నిమజ్జన వేడుకలను ప్రజలందరూ ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని దహేగాం ఎస్సై సీహెచ్ రమేష్ సూచించారు. వినాయక చవితి సందర్భంగా మండల ప్రజలకు ఆయన ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం, ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని వినాయక మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా డీజేలకు అనుమతి లేదని, నిబంధనల ప్రకారం కేవలం రెండు బాక్సులకు మాత్రమే అనుమతి ఉన్నట్లు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఊరేగింపు మార్గాల్లో రోడ్ల పరిస్థితిని ముందుగానే పరిశీలించుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు, కరెంట్ వైర్ల విషయంలో నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎవరూ నీటిలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన ప్రాంతంలో పోలీస్ బందోబస్తుతో పాటు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఊరేగింపులో ఎవరూ మద్యం సేవించి




పాల్గొనవద్దని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ పోలీసులకు సహకరిస్తూ భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు.

# పేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఇందిరమ్మ టవర్స్

### రాయదుర్గంలో 480 ఫ్లాట్ల నిర్మాణానికి శంకుస్థాపన

### అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 21, ( విజన్ ఆంధ్ర ): హైదరాబాద్ నగరంలోని విలువైన ప్రాంతాల్లో పేద కుటుంబాలకు గౌరవప్రదమైన, సురక్షితమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ టవర్స్ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం రాయదుర్గంలో నాలుగు టవర్ల నిర్మాణానికి రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు. రాయదుర్గంలో నిర్మించనున్న నాలుగు టవర్లలో ఒక్కో టవర్లో 120 ఫ్లాట్ల చొప్పున మొత్తం 480 ఫ్లాట్లు నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు నగరంలోనే గౌరవప్రదమైన నివాసంపేద కుటుంబాల కష్టాలు, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వారికి భద్రత, భరోసా కల్పించాలనే సంకల్పంతో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. నగరానికి దూరంగా కాకుండా హైదరాబాద్లోని విలువైన ప్రాంతాల్లోనే పేదలు గౌరవప్రదంగా జీవించే అవకాశం కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 20 నియోజకవర్గాల్లో తొలి విడతగా 480 ఇళ్ల చొప్పున నిర్మాణంహైదరాబాద్ కోర్ ప్రాంతంలోని 20 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద తొలి విడతగా ప్రతి నియోజకవర్గానికి 480 ఇళ్ల చొప్పున ఇందిరమ్మ టవర్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో టెండర్లు, అగ్రిమెంట్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. పారదర్శక లాటరీతో లబ్ధిదారుల ఎంపికఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి సిఫార్సులు, రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో లాటరీ విధానంలో చేపట్టినట్లు మంత్రి స్పష్టం చేశారు. లాటరీలో ఎంపికైన లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్లను వారి మొబైల్ ఫోన్లకు వాట్సాప్ ద్వారా పంపించే చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉచిత రిజిస్ట్రేషన్.. సేల్ డీడ్ అందజేతరాయదుర్గం వంటి అత్యంత విలువైన ప్రాంతంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్లో ఫ్లాట్తో పాటు అన్డివైడెడ్ షేర్ కింద భూమి వాటా కూడా లబ్ధిదారులకు ఉంటుందని మంత్రి తెలిపారు. లబ్ధిదారులకు ఫ్లాట్లను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి సేల్ డీడ్ అందజేస్తామని, రిజిస్ట్రేషన్ చార్జీలను ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు. నిర్మాణ నాణ్యతపై లబ్ధిదారుల పర్యవేక్షణకు అవకాశంఇందిరమ్మ టవర్స్ నిర్మాణంలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. నిర్మాణ పనుల పురోగతిని లబ్ధిదారులు పరిశీలించే అవకాశం కల్పిస్తామని, నాణ్యతకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ర్హత, పేదరికమే ప్రధాన ప్రమాణాలుఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో కులం, మతం, రాజకీయ పార్టీ వంటి అంశాలకు ఎలాంటి ప్రాధాన్యత లేదని, అర్హత మరియు పేదరికమే ప్రధాన ప్రమాణాలు అని మంత్రి స్పష్టం చేశారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. దసరా నాటికి గ్రామీణ ప్రాంతాల్లో సుమారు 2.10 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. హైదరాబాద్ కోర్ ప్రాంతంలోని ఇతర నియోజకవర్గాల్లోనూ దశలవారీగా ఇందిరమ్మ టవర్స్ నిర్మించి అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు అందిస్తామని చెప్పారు. ఇల్లు కేవలం నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదని.. పేద కుటుంబాల ఆత్మగౌరవానికి ప్రతీక అని మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, ్రూజా చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ, ఎమ్మెల్సీ శ్రీ దయానంద్, కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రఘునాథ్ యాదవ్, హౌసింగ్ ఎండీ గౌతమ్ కుమార్, అదనపు కలెక్టర్ కిరణ్మయి ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# లడ్డూ వేలంలో4 లక్షల 50 వేల కు కైవసం

### గడ్డంపల్లి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్

నాగర్ కర్నూల్, జిల్లా బ్యూరో (విజన్ ఆంధ్ర): సెప్టెంబర్ 21 హైదరాబాదులో దిల్ రాజు కార్యాలయంలో నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలం పాటలో తెలకపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామ సర్పంచ్ వెన్నెల శేఖర్ 4 లక్షల 50 వేలు , లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ, గణనాథుని



ఆశీస్సులు గడ్డంపల్లి గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
గణపతి బప్పా మోరియా!

# ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఎర్రవల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ఎర్రవల్లి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో)ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు ఇచ్చినందున హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఎర్రవల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఓటర్ల వద్ద అవసరమైన డాక్యుమెంట్లను మాత్రమే స్వీకరించాలని, కుల ధ్రువీకరణ పత్రాలు అవసరమైన వారికి వెంటనే మంజూరు చేయాల్సిందిగా ఆదేశించారు. రీ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా లైసెన్స్ సర్వేయర్ల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూభారతి, సాదా బైనామా దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.
ఈ పర్యటనలో తహసిల్దార్ నరేష్, ఇతర అధికారులు, తదితరులున్నారు.


# 23వ వార్డులో 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం

### మెగా ఆయుష్ క్యాంప్

### ఆయుర్వేద హోమియోపతి యునాని వైద్యం అందజేత

### 23వ వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్

### జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ గజాల అంజుమ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) : ఆయుర్వేద హోమియోపతి యునాని వైద్యం రోగులకు అందజేయబడునని జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ గజాల అంజుమ్ అన్నారు. 23వ తేదీన పగలు రాత్రి సమానంగా ఉండటంతో కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవం గా ప్రకటించిందని ఆమె స్పష్టం చేశారు. సోమవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోగల 23వ వార్డుకు చెందిన వెంకటేశ్వర కాలనీలో 11వ అంతర్జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని వార్డు కౌన్సిలర్ విశ్వనాథం రాఘవేందర్ ఆధ్వర్యంలో జిల్లా ఆయుష్ కోఆర్డినేటర్ డాక్టర్ గజాల అంజుమ్ మెగా ఆయుష్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ మెగా ఆయుష్ క్యాంపును రోగులు సద్వినియోగం చేసుకోవడం శుభ పరిణామం అని కొనియాడారు. రోగులకు బిపి షుగర్ కీళ్ల నొప్పులు జలుబు దగ్గు దమ్ము మహిళలకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు వైద్య సలహాలతో పాటు మందులను కూడా ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త అబ్దుల్ రజాక్, మహమ్మద్ గౌస్, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నుజత్ షహనాజ్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ ఐ గణపతిరావు డాక్టర్ నవ్య డాక్టర్ మౌనిక డాక్టర్ తేజస్విని వైద్య సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన కలెక్టర్

### జిల్లా, రెవెన్యూ డివిజనల్, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి 298 అర్జీలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) ప్రజావాణి అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజావాణి అర్జీలను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. ప్రజల నుండి అందిన ప్రజావాణి అర్జీలను సంబంధిత శాఖల అధికారులను పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అక్కడికక్కడే ఆదేశించారు. అదేవిధంగా వర్చువల్ విధానంలో ఆర్డిఓ, తహసిల్దార్, ఎంపీడీవోలతో ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ మాట్లాడారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రెవెన్యూ డివిజనల్, మండల స్థాయి లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 298 అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి అందిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజలు అందించిన అర్జీలు పెండింగ్ లో ఉండకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డిఆర్డివో మేన శీను, సీపీవో సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంట వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు.**



నిర్మల్ జిల్లా,సెప్టెంబర్ 21,(విజన్ ఆంధ్ర); ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, ఆర్డీవో దేవీదాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి చేపలు.

**- రిటైర్డ్ మహిళా ఉద్యోగి నుంచి 15 వేలు తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు.**



నిజామాబాద్ సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయం అవినీతికి అడ్డగా మారింది. వరుస ఏసీబీ దాడులతోనూ ఉద్యోగుల వసూళ్ల పర్వం ఆగడం లేదు. తాజాగా ఓ రిటైర్డ్ మహిళా ఉద్యోగి నుండి నగరపాలక సంస్థ కార్యాలయంలోని గణాంకాల విభాగంలో 15వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఏసీబీ డీఎస్పి చంద్రశేఖర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి.నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగిని బెనిఫిట్స్, పెన్షన్ కి సంబంధించిన ఫైలు ముందుకు జరిపేందుకు విభాగం అధికారులు 15000 డిమాండ్ చేసినట్లు తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని గణాంకాల విభాగం లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ పాల్దా అశోక్, ఔట్సోర్సింగ్ ఉద్యోగి కిరణ్ లు మున్సిపల్ కార్యాలయంలో రిటైర్డ్ ఉద్యోగిని బెనిఫిట్స్ పెన్షన్కు సంబంధించిన ఫైలు ను ముందుకు జరిపేందుకు 15 వేల రూపాయలు ఇవ్వమని కోరడంతో బాధితులకు లంచం ఇచ్చే ఉద్దేశం లేకపోవడంతో వారు ఏసీబీని ఆశ్రయించారు. సోమవారం మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అశోక్, ఔట్సోర్సింగ్ ఉద్యో గి కిరణ్ లు 15 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 15 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని లంచం కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టు హైదరాబాద్ కి తరలిస్తున్నామని ఏసీబీ డీఎస్పి శేఖర్ గౌడ్ తెలిపారు. ఏసీబీ దాడులతో నగరపాలక సంస్థ కార్యాలయం ఉద్యోగుల్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది.

## 1008 నేమినాథ్ దిగంబర్ మందిరములో కలెక్టర్ పూజలు

**- మందిరములో ప్రత్యేక పూజల్లో కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 21 జోగిపేట పట్టణంలోని అతి ప్రాచీనమైన 1008 నేమినాథ్ దిగంబర్ జైన మందిరములో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు మందిర పూజారులు,మందిర కమిటీ సభ్యులు కలెక్టర్ ను సాదరంగా స్వాగతం పలికారు సోమవారం జరిగిన అభిషేక కార్యక్రమములో పాల్గొన్నారు మందిరం చుట్టూ తిరిగి ఆలయ విశేషాలు తెలుసుకున్నారు వరుసగా రెండు రోజులు కలెక్టర్ జైన మందిరంలో పూజలో పాల్గొనడం ఎంతో సంతోషముగా వున్నది అని ఆలయ కమిటీ సభ్యులు వ్యక్తం చేశారు ఈ పూజా కార్యక్రమములో మందిర పూజారి సత్యనారాయణ జైన్,మందిర కమిటీ సభ్యులు సంతోష్ జైన్,సంపత్ జైన్, వర్ధమాన్ జైన్, మనోహర్ ప్రసాద్ జైన్ మరియు భక్తులు పాల్గొన్నారు

## ఎర్రవల్లిలో రైతుల భూములను పరిశీలిస్తున్న రెవెన్యూ యంత్రాంగం



సంగారెడ్డి డెస్క్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్ 21: 325 సర్వే నంబర్లు అధికారులు సోమవారం విస్తృతంగా సర్వే చేపట్టారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ లో మండలం ఎర్రవల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 325 భూముల సర్వే ప్రక్రియ గత నాలుగు రోజులుగా కొనసాగుతుంది స్టేట్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ షమీనా బేగం సర్వే ప్రాంతానికి హాజరై అధికారులతో కలిసి భూముల హద్దులను పరిశీలించారు.



జిల్లా అడిషనల్ డైరెక్టర్ సుదర్శన్ రాథోడ్, సెబియా నాయక్ ఆధ్వర్యంలో ఐదు బృందాలుగా విడివిడిగా సర్వే నిర్వహించారు. 325 సర్వే నెంబర్ పరిధిలోని మొత్తం 388.5 ఎకరాలలో రైతుల భూముల వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న సుమారు 100 మంది రైతుల భూములను పరిశీలించి వారు చూపించిన వివరాలు అందుబాటులో ఉన్న అధికారులు భౌగోళిక గుర్తుల ఆధారంగా హద్దులను గుర్తించారు అందరి రైతులు తమ ఆధీనంలోని భూములను చూపించిన వాటిని పరిశీలించి సంబంధిత హద్దులను గుర్తించే ప్రక్రియ చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు ప్రక్రియ కొనసాగుతుందని మరో 10 రోజుల వరకు ఈ సర్వే నిర్వహించే అవకాశం ఉంది అని వారు తెలిపారు ఈ సర్వే పేరుతో అధికారులు చీటికిమాటికి తమను రావాలని చెప్పడం వలన రైతులు అందరూ ఇబ్బందుల గురవుతున్నామని తెలియజేశారు

# మృతదేహం అప్పగింతకు రూ.80 వేలు అడిగారంటూ ఆరోపణ!

**- మృతిచెందిన తర్వాత కూడా వైద్యం కొనసాగించినట్లు చూపించి రూ.5 లక్షలు తీసుకున్నారని ఫిర్యాదు**
**- ఘటనపై నిజానిజాలు తేల్చేందుకు సమగ్ర దర్యాప్తు చేయాలని యూఎస్ఎఫ్ఐ డిమాండ్**
**- బాధిత కుటుంబానికి న్యాయం చేసి, తప్పు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): సూరారం మల్లారెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతిచెందిన అనంతరం కూడా వైద్యం కొనసాగించినట్లు చూపించి భారీగా నగదు వసూలు చేశారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. అంతేకాక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు అదనంగా రూ.80 వేలు చెల్లించాలని కోరినట్లు ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. కుత్బుల్లాపూర్కు చెందిన ఓ వ్యక్తి లివర్ సంబంధిత సమస్యతో తన తండ్రిని సూరారం మల్లారెడ్డి ఆసుపత్రిలో చేర్పించినట్లు యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ తెలిపారు. ఒక పత్రికలో ప్రచురితమైన కథనాన్ని ప్రస్తావిస్తూ.. సదరు రోగి మధ్యాహ్న సమయంలోనే మృతిచెందినప్పటికీ సాయంత్రం వరకు చికిత్స అందించినట్లు చూపించారని, ఇందుకు సంబంధించి సుమారు రూ.5 లక్షలు వసూలు చేశారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.

***కుటుంబ సభ్యుల్లో ఆవేదన***

తండ్రి మృతిచెందిన విషయం తెలిసిన తర్వాత కూడా చికిత్స కొనసాగినట్లు చూపించడం, అదనపు మొత్తం చెల్లిస్తేనే మృతదేహాన్ని అప్పగిస్తామని చెప్పినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించడం తీవ్ర ఆవేదనకు గురిచేసిందని చంద్రకాంత్ తెలిపారు. ఈ వ్యవహారంపై బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

***వైద్యశాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు***

ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స ఖర్చుల విషయంలో రోగుల కుటుంబాల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ సంబంధిత విభాగాలు తగిన స్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదని యూఎస్ఎఫ్ఐ ఆరోపించింది. ఇలాంటి ఘటనలపై అధికారులు స్పందించి, నిబంధనలకు అనుగుణంగా వ్యవహారం జరిగిందా లేదా అన్నది పరిశీలించాలని సూచించింది.

***రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి***

ఈ వ్యవహారంపై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని యూఎస్ఎఫ్ఐ కోరింది. రోగి ఆసుపత్రిలో చేరిన సమయం, చికిత్స వివరాలు, వైద్యుల రికార్డులు, మృతిచెందిన సమయం, బిల్లులు, చెల్లింపుల వివరాలను పరిశీలించాలని డిమాండ్ చేసింది. ఆరోపణల్లో వాస్తవం ఉన్నట్లు దర్యాప్తులో తేలితే సంబంధిత బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల ని, బాధిత కుటుంబానికి తగిన న్యాయం చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారంపై మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యం వివరణను కూడా పరిగణనలోకి తీసుకుని పూర్తి వాస్తవాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలి

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**-అవార్డులు జారీ చేసిన భూములకు పరిహారం చెల్లింపులు తక్షణమే పూర్తి చేయాలి**
**-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్**





నిజామాబాద్, సెప్టెంబర్ 21 ( విజన్ ఆంధ్ర ) : నీటి పారుదల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ, అటవీ భూముల పరిహారం, ఆర్అండ్ఆర్ పనుల పురోగతిపై రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నీటి పారుదల ప్రాజెక్టులకు అవసరమైన నిధులను పూర్తి స్థాయిలో విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని తెలిపారు. 202627 ఆర్థిక సంవత్సరంలో భూసేకరణకు మొత్తం రూ.6 వేల కోట్ల వరకు నిధులు విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే రూ.1,050 కోట్లు, మరోసారి రూ.1,500 కోట్లు కలిపి మొత్తం రూ.2,550 కోట్లు విడుదల చేసినట్లు గుర్తు చేశారు. అయితే విడుదలైన నిధుల్లో సింహభాగం ఇప్పటికీ అధికారుల ఖాతాల్లోనే ఉండి, లబ్ధిదారులకు అందించకపోవడం పట్ల ఒకింత చేరకపోవడం ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్లు భూసేకరణ లబ్ధిదారులకు పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిధులు చాలకపోయినా, ఇతర కారణాల వల్ల చెల్లింపులు సాధ్యం కాకపోతే ఆ వివరాలను ప్రభుత్వానికి పంపి అదనపు నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. భూసేకరణ పనులకు ప్రత్యేక అధికారులను నియమించి బాధ్యతలు అప్పగించాలని, ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని సకాలంలో భూసేకరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. కలెక్టర్లు, ఉన్నతాధికారులు రైతులతో నేరుగా చర్చించి స్నేహపూర్వక వాతావరణంలో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఇప్పటికే అవార్డులు జారీ చేసిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపులను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల పెండింగ్ భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భూసేకరణ, ఆర్అండ్ఆర్ పనులకు సంబంధించి సుమారు రూ.3,100 కోట్ల విలువైన పనులు గుర్తించగా, రూ.2,514 కోట్ల మేర నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. పరిహారం నేరుగా రైతులకు చేరేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుని భూసేకరణ ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ భుజంగరావు, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జీవో 76పై కాంగ్రెస్ డ్రామాలెందుకు!!

**- కార్మికుల ఇళ్లపై రాజకీయాలా?**
**- పట్టాలపై కొత్త హడావుడి ఎందుకు?**
**- కేసీఆర్ హయాంలోనే పట్టాల పంపిణీ**
**- సీబీఐ విచారణ ఎందుకు లేదు?**
**- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**




పెద్దపల్లి బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): సింగరేణి కార్మికులు, కార్మికేతరులు దశాబ్దాలుగా నివసిస్తున్న ఇళ్ల స్థలాల పట్టాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏదో చేస్తున్నట్లు ప్రచారం చేసుకోవడం రాజకీయ డ్రామా తప్ప మరొకటి కాదని మాజీ మంత్రి, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. 2019లో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం జీవో 76 తీసుకువచ్చి సింగరేణి పరిధిలోని సుమారు 2 వేల ఎకరాల స్థలాల్లో నివసిస్తున్న దాదాపు 30 వేల మందికి పట్టాల పంపిణీకి చర్యలు చేపట్టిందని గుర్తుచేశారు. జీవో 76లో ఎదురైన కొన్ని ఇబ్బందులను పరిష్కరించేందుకు 2023లో మార్పులు, చేర్పులతో మరో జీవో తీసుకొచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. 5060 ఏళ్లుగా అక్కడే నివసిస్తున్న కుటుంబాలకు సొంతింటి భద్రత కల్పించడమే లక్ష్యమైతే, ఇప్పుడు కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీలు వేసి కొత్తగా హడావుడి చేయడం ఎందుకని ప్రశ్నించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జీవో 76పై చేస్తున్న వ్యాఖ్యలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో సింగరేణి భూములను ప్రభుత్వానికి బదలాయించి పట్టాల ప్రక్రియ ముందుకు తీసుకెళ్లిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. కార్మికుల సొంతింటి కలను తామే నెరవేరుస్తామని చెప్పడం కంటే, ఇప్పటికే జరిగిన పట్టాల పంపిణీపై ప్రభుత్వం వాస్తవాలను వెల్లడించాలని కోరారు. సింగరేణి సంస్థకు సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు, బొగ్గు నిల్వలు, టెండర్లు, కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు నిల్వల అంశంపై బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు లేవనెత్తగా, ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే; అదే సమయంలో ఈ బొగ్గు వివాదంపై భిన్న వాదనలు కూడా వెలువడ్డాయి. సింగరేణికి ప్రభుత్వ బకాయిలు పెరుగుతున్నాయన్న అంశంపైనా సమాధానం ఇవ్వాలని కోరారు. డిపెండెంట్ ఉద్యోగాలు, మెడికల్ బోర్డులు, కార్మికుల ఆరోగ్య సమస్యలు వంటి అంశాల్లో కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిని రాజకీయ ప్రచారానికి వేదికగా కాకుండా కార్మికుల జీవన భద్రతకు సంబంధించిన సంస్థగా చూడాలని, జీవో 76 పేరుతో మళ్లీ హామీల రాజకీయాలు కాకుండా స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కొప్పుల ఈశ్వర్ ఘాటుగా పేర్కొన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్‌రెడ్డితో పాటు పార్టీ, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పట్టు పురుగుల పెంపకం ద్వారా రైతులకు రాయితీలు

**- పట్టు పరిశ్రమ శాఖ ఏఎస్ఓ బండారు లింగం**



సంగారెడ్డి డెస్ విజన్ ఆంధ్ర సెప్టెంబర్21 : పట్టు పురుగుల పెంపకం ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, జనరల్ అభ్యర్థులకు రాయితీలు కలుస్తుందని మెదక్ ఉద్యానవన శాఖ ఏఎస్ఓ బండారు లింగం సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టు పురుగుల పెంపకం షెడ్డుకు ప్రభుత్వం రూ.4.5లక్షలు అందింజేస్తుందని,అందులో రూ.2లక్షల 92వేల 500/- సబ్సిడీ ఇస్తుందని,రెండు ఎకరాల మల్బరీ తోట పెంచుటకు రూ.1లక్ష 20వేలు అందజేస్తుందని, అందులో రూ.78వేలు సబ్సిడీ ఉంటుందన్నారు.బిందు సేద్యం(డ్రిప్ ఇరిగేషన్)రూ. 1లక్ష అందిస్తుందని,అందులో రూ.65వేలు సబ్సిడీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. స్ప్రింక్లరుకు రూ.80వేలు కాగా, అందులో రూ.52వేలు సబ్సిడీ ఉంటుందన్నారు.రన్ గన్ కు రూ.80వేలు కాగా,52 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. జనరల్ అభ్యర్థులకు పట్టు పురుగుల పరిశ్రమ ఏర్పాటుకు రూ.4.5 లక్షలు అందజేస్తుందని, రూ.2.25 లక్షల సబ్సిడీ ఉంటుందన్నారు. మల్బరీ తోట పెంచుటకు రూ.1లక్ష 20వేలు అందజేయగా రూ.60వేల సబ్సిడీ ఉంటుందన్నారు. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ఏర్పాటుకు రూ.1లక్ష ఇవ్వగా రూ.50వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. స్పింకర్ కు రూ.80వేలు ఇవ్వగా,రూ.40వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. రన్ గన్ కు రూ.80వేలు కాగా 40వేలు సబ్సిడీ ఉంటుందని ఆయన వెల్లడించారు. కిలో పట్టు పురుగుల రేటు జనగామ మార్కెట్ లో రూ.700/- నుండి 800/- వరకు పలుకుతుందని ఆసక్తి గల రైతులు తమ తమ వ్యవసాయ భూముల్లో పట్టు పరిశ్రమ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. మరిన్ని వివరాలకు ఏఎస్ ఓ లింగం సెల్ నెంబరు 9676594011ను సంప్రదించాలని ఆయన స్పష్టం చేశారు.


# టీబీ రహిత జిల్లాగా నారాయణపేటను తీర్చిదిద్దాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



నారాయణపేట, సెప్టెంబర్ 21 (ప్రజల ఆంధ్ర) : నారాయణపేట జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేం దుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, టీబీ లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి సకాలంలో పరీక్షలు నిర్వహించి, సరైన వైద్య చికిత్స అందించడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేయడమే టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమం ఆధ్వర్యంలో పీహెచ్‌సీలు, ఎంపీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండల స్థాయిలోనూ పరీక్షలు విస్తృతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 54,684 మందికి ఛాతీ పరీక్షలు, ఎక్స్‌రే స్క్రీనింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేకంగా ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులను గుర్తించి, వారికి తప్పనిసరిగా టీబీ పరీక్షలు నిర్వహిం చాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వంద శాతం స్క్రీనింగ్ పూర్తి చేసి, టీబీ వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో అవసరమైన వాలంటీర్లను ఏర్పాటు చేసి, ప్రజలకు టీబీపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులను గుర్తించి వైద్య పరీక్షలకు పంపించాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు వైద్య, పంచాయతీరాజ్, విద్య, కార్మిక తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ చంద్ర మోహన్, జిల్లా టీబీ అధికారి, డీవైఎస్ఓ, డీఈఓ, డీపీఓ, జిల్లా కార్మిక అధికారి తదితర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎఫ్‌డిడిఐ హైదరాబాద్ ఆధ్వర్యంలో "ఇండస్ట్రీ కాన్క్లేవ్ 2026"



హైదరాబాద్ సెప్టెంబర్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ విశ్వనాథ్): పరిశ్రమ విద్యాసంస్థల భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను నిర్మించడానికి హైదరాబాద్ లోని ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎఫ్‌డిడిఐ), శనివారంనాడు హైదరాబాద్ లోని హైటెక్ సిటీ, లెమన్ ట్రీ లోని బాల్‌రూమ్‌లో "ప్రతిభను అనుసంధానించడం, భాగస్వామ్యాలను నిర్మించడం" అనే ఇతివృత్తంతో ఎఫ్‌డిడిఐ హైదరాబాద్ ఇండస్ట్రీ కాన్క్లేవ్ 2026 ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పరిశ్రమ, విద్యాసంస్థలు, ప్రభుత్వం, వృత్తిపరమైన పర్యావరణ వ్యవస్థ నుండి ప్రతినిధులు హాజరయ్యారు. పరిశ్రమ విద్యాసంస్థల సహకారాన్ని బలోపేతం చేయడం, పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను పెంపొందించడం, లోతైన సంస్థాగత భాగస్వామ్యాలకు అవకాశాలను సృష్టించడం వంటి అంశాలపై విద్యాసంస్థలు, పరిశ్రమ నాయకులు, ప్రభుత్వ భాగస్వాముల మధ్య అర్థవంతమైన చర్చలకు ఈ కాన్క్లేవ్ ఒక వేదికను అందించింది. ఈ ఇండస్ట్రీ కాన్క్లేవ్ లాంఛనప్రాయంగా దీప ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది, అనంతరం ఎఫ్‌డిడిఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ నరసింహుగరి తేజ్ స్వాగతోపన్యాసం సంస్థాగత ప్రదర్శన చేశారు. ఈ ప్రారంభ సమావేశంలో లోహిత్ రెడ్డి (ఐఏఎస్), ఎఫ్‌డిడిఐ ఛైర్మన్, ఏఎఫ్‌పిఎల్ గ్లోబల్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు రాజేంద్ర కుమార్ జలన్, నిఫ్ట్ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ అన్నాజీ శర్మ ఇతర ప్రముఖులు ప్రసంగించారు. డిజైన్, టెక్నాలజీ, రిటైల్, ప్రతిభ అభివృద్ధి రంగాలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్లను ప్రస్తావిస్తూ, పరిశ్రమలపై దృష్టి సారించిన ప్యానెల్ చర్చల శ్రేణి ఈ సదస్సులో ఒక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొదటి ప్యానెల్ చర్చ, "మేక్ ఇన్ ఇండియా నుండి డిజైన్ ఇన్ ఇండియా వరకు ఇంజనీరింగ్ ది నెక్స్ట్ లీప్," భారతదేశ ఉత్పాదక సృజనాత్మక పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో డిజైన్, ఆవిష్కరణ, పారిశ్రామిక సామర్థ్యాల యొక్క అభివృద్ధి చెందుతున్న పాత్రపై చర్చించడానికి నిపుణులను ఒకచోట చేర్చింది. రెండవ ప్యానెల్, "క్యాంపస్ నుండి కార్పొరేట్ వరకు పరిశ్రమకు సిద్ధంగా ఉన్న ప్రతిభను సహ-సృష్టించడం," మారుతున్న కార్యస్థలానికి అవసరమైన నైపుణ్యాలు అనుభవంతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి విద్యా సంస్థలు పరిశ్రమల మధ్య సన్నిహిత సహకారంపై దృష్టి సారించింది. ఈ సదస్సులో ప్రముఖ సంస్థలు యూనివర్సిటీలు , నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, ఎ.వి. థామస్ లెదర్ అండ్ అలైడ్ ప్రొడక్ట్స్, రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, నిఫ్ట్ హైదరాబాద్ నుండి విశిష్ట వక్తలు మోడరేటర్లు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భరతనాట్య ప్రదర్శన





హైదరాబాద్ సెప్టెంబర్ 21 విజన్ ఆంధ్ర : గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సైనాథపురం మౌలాలి డివిజన్‌లోని వెంకటేశ్వరనగర్ కాలనీలో భరతనాట్య సాంస్కృతిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని గణేష్ మండపంలో వేద మంజీరమ్ అకాడమీ విద్యార్థులు భరతనాట్య నృత్య ప్రదర్శన నృత్య గురువు వేదప్రియ ఆధ్వర్యంలో విద్యార్థులు జస్మిత, తేజశ్రీ, నాయని, సాన్వి, రోషిత, ఆద్య, అనన్య, తన్వి, తియాన్ష్ తదితరులు భరతనాట్య ప్రదర్శనతో భక్తులను, కాలనీ వాసులను ఆకట్టుకున్నారు, సాంప్రదాయ నృత్యకళను ప్రోత్సహిస్తూ చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు విశేషంగా అలరించాయి, ఈ సందర్భంగా కాలనీ చిన్నారుల్లో దాగి ఉన్న కళా ప్రతిభను ప్రోత్సహించడంతో పాటు, భారతీయ శాస్త్రీయ కళలను భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరాన్ని నిర్వాహకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ రాధాకిషన్, ఉపాధ్యక్షులు శ్రీ శ్రీనివాస్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి శ్రీ శ్రీధర్ తూర్పు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ భరతనాట్య ప్రదర్శన భక్తి, సంస్కృతి, కళల సమ్మేళనంగా నిలిచింది

# గణపతి నిమజ్జన రూట్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

- నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి
- అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా విద్యుత్ కేబుళ్లు, ఇతర సమస్యలను ముందుగానే పరిష్కరించాలి
- బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణపై అధికారులతో సమీక్ష



ఆదిలాబాద్ జిల్లా (విజన్ ఆంధ్ర బ్యూరో)గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించనున్న నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. ఆదిలాబాద్ పట్టణంలోని అశోక్ రోడ్, గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్, వినాయక్ చౌక్, మహాలక్ష్మి వాడ, జై జవాన్ నగర్, క్రాంతి నగర్ తదితర ప్రాంతాల్లో నిమజ్జన రూట్ పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జన రూట్‌లోని మసీదుల వద్ద చేపట్టిన ఏర్పాట్లను సైతం పరిశీలించి, సంబంధిత అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విద్యుత్ కేబుళ్లు, వైర్లను ముందుగానే సురక్షితంగా పైకి ఏర్పాటు చేయడం, పట్టణం లోని దారులపై ఉన్న ఇతర అడ్డంకులను తొలగించడం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. నిమజ్జన కార్యక్రమంలో గణపతి విగ్రహాలకు, భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, రూట్ నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ సునీల్ కుమార్, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, క్లస్టర్, సెక్టార్ ఇన్‌చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట బిజెపి టౌన్ ఇన్చార్జి కి ఘన సన్మానం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): మానుకోట టౌన్ బిజెపి కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో పాల్గొని టౌన్ ఇన్చార్జి ఎల్ది మల్లయ్య కు ఘన సన్మానం చేయడం జరిగింది. టౌన్ ఇంచార్జి ఎల్జి మల్లయ్య మాట్లాడుతూ నన్ను సన్మానం చేసిన బిజెపి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డులలో ఉన్న బిజెపి కార్యకర్తలను పార్టీని బలోపేతం చేయాలని నన్ను బిజెపి టౌన్ ఇన్చార్జిగా నియమించడం పార్టీకి ఎంతో రుణపడి ఉంటానని ఆయన అన్నారు. వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కొరకు పట్టణంలోని నివసిస్తున్న అన్ని స్థాయిల నాయకులను కార్యకర్తలను కలుపుకొని సమిష్టిగా ముందుకు పోయే విధంగా కృషి చేస్తానని అన్నారు పట్టణంలోని ప్రజా సమస్యల మీద పోరాటం చేయాలని అన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు జాతీయ పార్టీ పిలుపుమేరకు అనేక కార్యక్రమంలో పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘనవిజయం సాధిస్తుందని ఆ సాధన కోసమే ముందుకు పోవాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజావాణిలో మున్సిపాలిటీ పరిధిలో కరెంటు లైట్లు వెలుగుతలేదని చెప్పి ప్రజావాణిలో దరఖాస్తులు కూడా ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మాజీ కార్యదర్శి చిట్టిమల్ల శ్రీను ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ శ్రీనివాస్ టౌన్ ఉపాధ్యక్షులు పెద్ద పోయిన రవి ప్రధాన కార్యదర్శిలు ధారావతు రవికుమార్ నరేష్ పార్టీ నాయకులు సురేందర్ సంతోష్ రూపేష్ శ్యామ్ చంద్రశేఖర్ పవన్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శుభోదయ యూత్ అసోసియేషన్ గణపతి లడ్డూ వేలం

- రూ.4,01,116కు లడ్డూను దక్కించుకున్న బొమ్మక్ కళ్యాణ్ కుమార్



బోడుప్పల్, సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని శుభోదయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి లడ్డూ వేలం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. వేలంలో బోడుప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్ కుమార్ రూ.4,01,116లకు లడ్డూను దక్కించుకున్నారు. పోటాపోటీగా సాగిన వేలంపాటలో అత్యధిక ధరకు లడ్డూను కైవసం చేసుకున్న బొమ్మక్ కళ్యాణ్ కుమార్‌కు ఉత్సవ కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శుభోదయ యూత్ అసోసియేషన్ సభ్యులు, బొమ్మక్ బాలయ్య, రమేష్, బొమ్మక్ విశ్వనాథ్, శ్రీనివాస్, బొమ్మక్ శ్రవణ్, శ్రీనిలం, విమల శ్రీనిలం, పాండు,పసుల మల్లేష్, బాలి, రవి, బాలా, సాయికుమార్, బొమ్మక్ అజయ్, ధీరజ్ కుమార్, శివ, రాహుల్, రాజ్‌కుమార్, నితీష్ కుమార్, బొమ్మక్ నీరజ్, బొమ్మక్ శశి, బొమ్మక్ చరణ్, భాస్కర్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులమంటూ బంగారు వ్యాపారులకు డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు

- రూ.4.20 లక్షల అక్రమ వసూళ్లు.. ఇద్దరు సైబర్ నేరగాళ్ల అరెస్ట్
- పోలీస్ యూనిఫాం, మొబైల్ ఫోన్ స్వాధీనం: ఎస్పీ డా. శబరీష్




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): పోలీసులుగా నటిస్తూ బంగారు వ్యాపారులను ఫోన్ ద్వారా బెదిరించి, 'డిజిటల్ అరెస్ట్' పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు సైబర్ నేరగాళ్లను కేసముద్రం పోలీసులు అరెస్ట్ చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన షేక్ ఇర్ఫాన్ (29), చింతలచేరువు ప్రశాంత్ (26)లను అదుపులోకి తీసుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ వెల్లడించారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్, పోలీస్ యూనిఫాంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

***పోలీస్ అధికారిగా నటించి బంగారు వ్యాపారికి బెదిరింపులు***

నిందితుడు షేక్ ఇర్ఫాన్ పోలీస్ యూనిఫాం ధరించి ఫొటో తీసుకుని వాట్సాప్, ట్రూకాలర్‌లో డీపీగా ఉపయోగించాడు. అనంతరం గూగుల్ ద్వారా కేసముద్రం మండలానికి చెందిన బంగారు వ్యాపారి బోగోజు వేణుగోపాల చారి ఫోన్ నంబర్‌ను సేకరించి, సెప్టెంబర్ 10న ఫోన్ చేశాడు. తాను వికారాబాద్ సమీపంలోని పార్వతీపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐనని పరిచయం చేసుకుని, దొంగిలించిన బంగారం కొనుగోలు చేశారంటూ వ్యాపారిని బెదిరించాడు. అరెస్ట్ చేస్తామని భయపెట్టి, వాట్సాప్ ద్వారా క్యూఆర్ కోడ్ పంపించి రూ.88,026 వసూలు చేశాడు.

***సాంకేతిక ఆధారాలతో నిందితుల గుర్తింపు***

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసముద్రం పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 225/2026 కింద కేసు నమోదు చేశారు. కేసముద్రం సీఐ వై. సత్యనారాయణ దర్యాప్తు చేపట్టగా, ఎస్ఐ కె. క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు సాంకేతిక ఆధారాలు, సైబర్ క్రైమ్ పోర్టల్ వివరాలు, బ్యాంక్ స్టేట్‌మెంట్లను విశ్లేషించి నిందితులను గుర్తించారు. సెప్టెంబర్ 20న సాయంత్రం ఇద్దరినీ అరెస్ట్ చేశారు.

***రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్రమ వసూళ్లు***

విచారణలో నిందితులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని బంగారు వ్యాపారులను పోలీసులమని బెదిరిస్తూ డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆన్‌లైన్ ద్వారా డబ్బులు వసూలు చేసినట్లు వెల్లడైంది. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు సుమారు రూ.4.20 లక్షల బలవంతపు వసూళ్లకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. గతంలోనూ పలు పోలీస్ స్టేషన్లలో వీరిపై కేసులు నమోదైనట్లు వెల్లడించారు.

***ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ***

పోలీసుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, డిజిటల్ అరెస్ట్ బెదిరింపులు, అనుమానాస్పద క్యూఆర్ కోడ్‌లు, ఆన్‌లైన్ డబ్బు డిమాండ్లకు ప్రజలు స్పందించవద్దని ఎస్పీ డా. శబరీష్ సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేసి, సంబంధిత సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# చేయూత ప్రక్రియ షురూ...

- పింఛన్ దరఖాస్తులపరిశీలన ప్రారంభం
- క్షేత్రస్థాయిలో సర్కిల్‌అధికారుల పర్యటన
- ప్రత్యేక యాప్ లో వివరాల నమోదు
- అధికారులకు సహకరించాలి..
- ఏ.శైలజ,డిప్యూటి కమిషనర్ బోడుప్పల్ సర్కిల్

బోడుప్పల్,సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్లు మంజూరు చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానించిన విషయం విధితమే.ఈనెల16 వరకు సర్కిల్ అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అర్హులైన వారు దరఖా స్తులు సమర్పించాలని డిప్యూటీ కమిషనర్,అధికారులు అవగాహన కల్పించారు.వృద్ధాప్య పింఛన్లు మినహా మిగిలిన అన్ని రకాల పింఛన్లకు దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు.నూతన చేయూత పింఛన్ల కోసం గడువులోగా మొత్తం మంది దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. వితంతు పింఛన్ల కోసం 1518 మంది,ఒంటరి మహిళలు108,దివ్యాంగులు402 , గీత కార్మికులు 42,వితంతువులు 954, చేనేత కార్మికులు12 దరఖాస్తు చేసుకున్నారు.

**ఇంటి వద్దే పరిశీలన...**

చేయూత దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావడంతో వివరాల సేకరిస్తున్న సర్కిల్ అధికారులు వాటి పరిశీలన కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు.



క్రింద వివరాలు సేకరిస్తున్న సర్కిల్ అధికారులు

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్కిల్ అధికారులు,సిబ్బంది దరఖాస్తు చేసుకున్న వారి ఇంటికే వెళ్లి వివరాలు పరిశీలిస్తున్నారు. దరఖాస్తు సమయంలో అందించిన వివరాలు,వాటి ధ్రువీకరణ పత్రాలను పరిశీలించి పింఛన్లకు వారు అర్హులా.. అనర్హులా అని నిర్ణయిస్తారు. బోడుప్పల్ సర్కిల్ పరిధిలోకి వచ్చే బోడుప్పల్,చెంగిచెర్ల,ఫీర్జాదిగూడ,మేడిపల్లి డివిజన్ లలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

**ప్రత్యేక యాప్..**

ప్రత్యేక యాప్ లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలను అధికారులు పొందుపరుస్తున్నారు. వితంతువులు,దివ్యాంగులు,ఒంటరి మహిళలు,గీతాకార్మికులు,చేనేత కార్మికులు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని, దరఖాస్తు సమయంలో వారు సమర్పించిన పత్రాలను పరిశీలిస్తున్నారు.ధ్రువపత్రాలు ఏవైనా మరిచిపోతే అధికారులు మళ్లీ స్వీకరించి పరిశీలిస్తారు.

**అధికారులకు సహకరించాలి..**

*ఏ.శైలజ,డిప్యూటి కమిషనర్ బోడుప్పల్ సర్కిల్*



దరఖాస్తుదారులు పరిశీలన కోసం వచ్చే అధికారులకు సహకరించాలి. అధికారులు వచ్చే సమయంలో ధ్రువీకరణపత్రాలు సిద్ధంగా ఉంచుకుని అవసరమైన వాటిని సమర్పించాలి. ప్రభుత్వం అర్హులకు చేయూత పథకం ద్వారా పింఛన్లు మంజూరు చేస్తుంది.

# అన్ని శాఖల సిబ్బంది ఎఫ్ఆర్ఎస్‌లో తప్పనిసరిగా నమోదు కావాలి,

*వచ్చే నెల నుంచి ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదైన సిబ్బందికే వేతనాలు,అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్*



నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 21 : నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్)లో తప్పనిసరిగా నమోదు కావాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. మండల, డివిజన్, క్లస్టర్, గ్రామ స్థాయిల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగిని ఎఫ్ఆర్ఎస్ పరిధిలోకితీసుకురావాలని, సిబ్బంది నమోదు ప్రక్రియను ఈ నెలలోపు పూర్తి చేయాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖ హాజరు ఏర్పాట్లు అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం లతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల సిబ్బంది హాజరు, వాస్తవ సిబ్బంది సంఖ్యను ఖచ్చితంగా నిర్ధారించేందుకు ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. కొన్ని శాఖల్లో సిబ్బందిఇంకాఎఫ్ఆర్ఎస్‌లో నమోదు కాలేదని గుర్తించినట్లు తెలిపారు. ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. శాఖల వారీగా పనిచేస్తున్న సిబ్బంది సంఖ్య, ఎఫ్ఆర్ఎస్‌లో నమోదైన ఉద్యోగుల సంఖ్యను పరిశీలించాలని సూచించారు. నమోదు కాని సిబ్బందిని వెంటనే ఎఫ్ఆర్ఎస్ పరిధిలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, పశుసంవర్ధక, ఉద్యానవన తదితర శాఖలు ఇప్పటికే తమ శాఖలకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను వినియోగిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. మిగిలిన శాఖల సిబ్బంది అందుబాటులో ఉన్న ఈ–ఎస్‌పీఎస్ ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థను ఉపయోగించి హాజరు నమోదు చేయాలని సూచించారు.ఎఫ్ఆర్ఎస్ నమోదులో సాంకేతిక సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులు ఈ డి ఎం తో సమన్వయం చేసుకుని వెంటనేపరిష్కరించుకోవాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ నమోదు, హాజరు విషయంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రతి శాఖ అధికారి బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.వచ్చే నెల నుంచి ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని మరింత కఠినంగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎఫ్ఆర్ఎస్‌లో నమోదు కాని సిబ్బంది వివరాలను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదయ్యే హాజరుకు అనుగుణంగా వేతన చెల్లింపులపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత శాఖల అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కలెక్టరేట్‌తో పాటు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎఫ్ఆర్ఎస్ ఆధారిత హాజరు నమోదును క్రమబద్ధీకరించాలని, అధికారులు తమ పరిధిలోని సిబ్బంది హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

# పాదదర్శకంగా భూ సర్వే రైతులు సహకరించాలి

- తహసిల్దార్ ముప్పుకృష్ణ



నల్లబెల్లి, సెప్టెంబర్ 21,( విజన్ ఆంధ్ర ): మండల పరిధిలోని అర్షణపల్లి గ్రామంలో సోమవారం భూముల రీ–సర్వే ప్రక్రియను అధికారులు అధికారికంగా ప్రారంభించారు. నల్లబెల్లి మండల తహశీల్దార్ ముప్పు కృష్ణ, రెవెన్యూ సిబ్బందితో కలిసి గ్రామానికి చేరుకుని సర్వే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి, వివాద రహిత రెవెన్యూ సేవలందిచేందుకే ప్రభుత్వం పారదర్శకంగా ఈ రీ–సర్వే చేపడుతోందని తెలిపారు. ప్రతీ రైతు భూమికి సంబంధించి సరిహద్దులను పక్కాగా నిర్ధారించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రికార్డులను భద్రపరుస్తామని పేర్కొన్నారు. రైతులు తమ వద్ద ఉన్న భూమి పత్రాలతో సర్వే బృందాలకు సహకరించి ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, విఆర్వోలు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఈస్ట్ వెంకట్‌రెడ్డినగర్‌టెలిఫోన్ కాలనీ రూ.30 లక్షల వ్యయంతో రోడ్డు పనులు

- పరిశీలించిన బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్



బోడుప్పల్,సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలో చెంగిచెర్ల డివిజన్‌లోని ఈస్ట్ వెంకట్‌రెడ్డినగర్ నుంచి టెలిఫోన్ కాలనీ వరకు రూ.30 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న రోడ్డు అభివృద్ధి పనులను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రహదారి అభివృద్ధి పూర్తయితే ఈస్ట్ వెంకట్‌రెడ్డినగర్, టెలిఫోన్ కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్‌రెడ్డి,సామల మనోహర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

# భవానీనగర్ మెడ్‌ప్లస్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలి

- పెండింగ్ కమ్యూనిటీ హాళ్ల పనులు పూర్తి చేయాలి
- జోనల్ కమిషనర్‌కు మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ వినతి



బోడుప్పల్,సెప్టెంబర్ 21(విజన్ ఆంధ్ర ప్రతినిధి) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలొని బోడుప్పల్ ప్రాంతంలోని మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్,కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ భవానీనగర్ నుంచి మెడ్‌ప్లస్ వరకు సీసీ రోడ్డు నిర్మించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న కమ్యూనిటీ హాళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.బోడుప్పల్ ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పెండింగ్ పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్,చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పొగుల దిలీప్‌రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వయోవృద్ధులకు ఆయుర్వేద వైద్యపరీక్షలు

-జిల్లా కేంద్రంలో నీ ప్రథమ్ సెంటర్ లో ఏర్పాటు




ఆదిలాబాద్ సెప్టెంబర్ 21 (ఆదిలాబాద్ జిల్లా విజన్ ఆంధ్ర బ్యూరో) : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం 11 వ జాతీయ ఆయుర్వేద దినోత్సవంలోని మూడు రోజుల షెడ్యూల్ లో భాగంగా సీనియర్ సిటిజన్ కాన్ఫెడరేషన్ –ప్రథమ్ సెంటర్ లో (జీరియాట్రిక్) వయో వృద్దులకు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొని కాల్ల నొప్పులు,కీళ్ల నొప్పులు,దగ్గు జలుబు,శ్వాసకోశ సంబందిత వ్యాధులు,ఆమ్ల పిత్తము,మలబద్దకము,అర్ష మొలలు,జీర్ణ వ్యవస్తకు సంబందించిన వ్యాధులు,మధుమెహం,అధిక రక్త పోటు నిద్రలేమి సమస్యలు,నరాలు,కండరాల బలహీనత,అన్ని రకాల దీర్ఘ కాల వ్యాధులకు సంబందించిన పేషెంట్ల ను పరిక్షించి ఉచితంగా ఆయుర్వేద ఔషదాల ను పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో ఆయూ ర్వేద నోడల్ ఆఫీసర్ డా.కస్తాల చంద్రశేఖర్,డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ (డి.పి.యం) డా.ప్రతల్ రాథోడ్,సీనియర్ సిటిజన్ కాన్ఫెడరేషన్ ప్రెసిడెంట్ డా.దేవిదాస్ దేశ్ పాండే,జనరల్ సెక్రెటరి కులకర్ణి,ఆయూర్వేద డాక్టర్ ఇక్ర మొద్ధిక్,డా.కాంత్ పస్లావార్,ఇన్స్ట్రక్టర్ విశాల్,పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్లు మధు మోహన్,నర్సింగరావు



గద్వాల సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అదనపు కలెక్టర్లు మధు మోహన్, నర్సింగరావు లకు అందజేశారు. కాగా వచ్చిన అర్జీలు అన్నింటిని పెండింగ్ లో పెట్టకుండా నిబంధనల మేరకు ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ బోరుమోటార్... కల్వకుర్తిలో నేపాల్ గ్యాంగ్ అరెస్ట్ - రైతులకు ఊరట!

- ఒనెల రోజులుగా వణికించిన దొంగ
- జాచివరకు చిక్కాడు - 500 మీటర్ల వైర్ స్వాధీనం



కల్వకుర్తి,విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 21:
కల్వకుర్తి, ఊరుకొండ మండలాల రైతులకు నిద్ర లేకుండా చేసిన అంతర్రాష్ట్ర దొంగతనాల ముఠా గుట్టును కల్వకుర్తి పోలీసులు రట్టు చేశారు. గత నెల రోజులుగా రాత్రికి రాత్రే పొలాల్లోని బోరు మోటార్లు, కరెంటు కేబుల్ వైర్లను ఎత్తుకెళ్తున్న కేటుగాడిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.

## అసలు ఏం జరిగింది?

ఒకల్వకుర్తి చుట్టుపక్కల గ్రామాల్లో వరుసగా బోరు మోటార్లు మాయమవుతుండటంతో రైతులు లబోదిబోమన్నారు. వేల రూపాయలు పెట్టి వేసుకున్న మోటార్లు పోవడంతో పంటలకు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రైతుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన కల్వకుర్తి సీఐ భీమ్ కుమార్, ఎస్ఐ కురుమూర్తి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిఘా పెట్టారు. జూఈ క్రమంలోనే నేపాల్ దేశానికి చెందిన కృష్ణ దామి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి ఒక పూర్తి బోరు మోటారు, దాదాపు 500 మీటర్ల ఖరీదైన కేబుల్ వైర్ ను స్వాధీనం చేసుకున్నారు. జూనిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ దొంగతనాల వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నామని సీఐ భీమ్ కుమార్ వెల్లడించారు. పోలీసుల చర్యతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హరీష్ గౌడ్, చిరంజీవి, మల్లేష్, ఆర్కే గౌడ్ తదితరులు ఉన్నారు...

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ద్వారకానగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ
- కార్డులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): గణేష్‌నగర్ డివిజన్ పరిధిలోని ద్వారకానగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యమన్నారు. రేషన్ కార్డుల ద్వారా నిత్యావసర సరుకులతో పాటు అర్హత ఆధారంగా వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని కుటుంబాలు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కృష్ణ యాదవ్, పెంటయ్య ముదిరాజ్, సీహెచ్ బుచ్చిరెడ్డి, అలివేలు, బాలప్ప, నగేష్, విజయ్ గుప్తా, రవీందర్ గౌడ్, కోన రాఘవేంద్ర గౌడ్, సురేందర్, అక్బర్, సంగమ్మ, భూషణం, శ్రీధర్, రాజేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమెరికా గడ్డపై తెలుగు వైభవం - జార్జియాలో ఆరు రోజుల పాటు మిన్నంటిన గణనాదాలు

- 16 పౌండ్ల లడ్డూ రూ. 3 లక్షలకు వేలం
- భక్తి, సంస్కృతి ఉట్టిపడిన డాసన్‌విల్లే ఉత్సవాలు











తెలంగాణ స్టేట్ బ్యూరో,డాసన్‌విల్లే (జార్జియా),విజన్ ఆంధ్ర, సెప్టెంబర్ 21: భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అమెరికా గడ్డపై మరోసారి వెల్లివిరిశాయి. జార్జియా రాష్ట్రంలోని డాసన్‌విల్లేలో 2026 గణేష్ ఉత్సవాలు కన్నుల పండువగా, వైభవంగా జరిగాయి. సెప్టెంబర్ 14 నుంచి 19 వరకు ఆరు రోజుల పాటు భారతదేశంలో జరిగే పద్ధతులనే పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణపతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం నుంచి గణపతి పూజలు, అభిషేకాలు, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల్లో భాగంగా భక్తులు తమ ఇళ్ల నుంచి స్వయంగా తయారు చేసిన ప్రసాదాలను తీసుకువచ్చి పంపిణీ చేయడం విశేషం. ప్రతిరోజూ 10 నుంచి 20 మంది భక్తులు ప్రసాదాలు తీసుకువచ్చి అందరికీ పంచారు. రూ. 3 లక్షలకు లడ్డూ వేలం - హైలైట్ గా నిలిచిన పోట్లచెరువు రవికుమార్ ఉత్సవాల్లో చివరి రోజు నిర్వహించిన గణపతి లడ్డూ వేలం అందరినీ ఆకట్టుకుంది. 16 పౌండ్ల భారీ లడ్డూను వేలం వేయగా, పోట్లచెరువు రవికుమార్ 3,116 దాలర్లు అంటే దాదాపు రూ. 3.10 లక్షలకు దక్కించుకున్నారు. అనంతరం లడ్డూను భక్తులందరూ కలిసి ఐక్యంగా పంచుకోవడం భక్తి, ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది. సెప్టెంబర్ 19 సాయంత్రం గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు నూూా అధ్యక్షుడు వల్లూరు గణేష్, అట్లాంటాకు చెందిన అనూష వంగర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కోశాధికారిగా పోట్లచెరువు రవికుమార్ వ్యవహరించారు. పూజా కార్యక్రమాలను రంగాచారి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మతం శెట్టి రమేష్, గోరంట్ల కోటేశ్వరరావు, మలిశెట్టి రాజా మహేష్ కుమార్ గౌడ్, శ్రావణ్ కుమార్, పేట వెంకట శివరాత్రి, మద్దినేని మహేష్, భీమాస్ యశ్వంతరావు, సంగరాజ్ రవితేజ, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను గోరంట్ల స్రవంతి ఆధ్వర్యంలో, మాస్టర్ వరలక్ష్మి కొరియోగ్రఫీలో ఘనంగా నిర్వహించారు. మేనేజ్‌మెంట్ బాధ్యతలను గాయత్రి వల్లరి, స్నేహ పోట్లచెరువు, రమ్య భీమా, మౌనిక, శిరీషలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో సీనియర్ జర్నలిస్ట్, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు మలిశెట్టి సుబ్బారాయుడు కూడా పాల్గొనడం విశేషం. అమెరికాలో ఉంటూనే భారతీయ సంస్కృతిని, తెలుగు సంప్రదాయాలను చాటిచెబుతూ భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి ఈ గణేష్ ఉత్సవాలు...

# రాజకీయం.. రణరంగమా..!!

- మాటల తూటాల మోత
- కక్షసాధింపుల రాజకీయాలు
- శాసనసభలే అఖాడాలా?
- ప్రజాస్వామ్యానికి సవాల్
- భావితరాలకు ఎలాంటి సందేశం?

*ముగింపు లేని యుద్ధమా... నేటి రాజకీయాల నిజ స్వరూపంపై "విజన్ ఆంధ్ర" అందిస్తున్న అంతర్మథనం స్టోరీ.*






*నేటి రాజకీయాల నిజ స్వరూపం*

**హైదరాబాద్ (పొలిటికల్ డెస్క్), సెప్టెంబర్ 21 :**
రాజకీయం అంటే నీతులు చెప్పే వేదికనా? లేక నిత్యం నిప్పులు చెరిగే రణరంగమా?. ఉదయం లేచింది మొదలు టీవీ స్క్రీన్‌లను, సామాజిక మాధ్యమాలను హోరెత్తించే ఆరోపణలు, పరుష పదజాలాలు, కక్షసాధింపు రాజకీయాలు చూస్తుంటే సామాన్యుడి మదిలో మెదిలే ఏకైక ప్రశ్న ఇదే. ఎన్నికల వేళ మాత్రమే కాదు, నిత్య జీవితంలోనూ నాయకుల మధ్య నడుస్తున్న ఈ మాటల తూటాల యుద్ధం ప్రజాస్వామ్య దేవాలయాలనే అపవిత్రం చేస్తోంది.

### శాసనసభలే అఖాడాలుగా...!

ప్రజా సమస్యలపై గళం వినిపించాల్సిన పవిత్ర శాసనసభలు నేడు వ్యక్తిగత విమర్శలకు, ప్రతి విమర్శలకు వేదికలుగా మారుతున్నాయి. సభలో చర్చ జరగాల్సింది ప్రజల సంక్షేమంపై, అభివృద్ధిపై. కానీ, మైకులు విరుచుకోవడం, కాగితాలు చదవడం, ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడమే నిత్యకృత్యమైంది. ఈ దృశ్యాలు చూస్తున్న ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం సడలుతుందనే స్పృహ నేటి పాలకులకు ఎందుకు కలగడం లేదు?

### భావితరాలకు మనం ఇస్తున్న సందేశం ఏమిటి?

### చెడు సంప్రదాయాల కొనసాగింపు

నేటి రాజకీయ నాయకుల ప్రవర్తన రాబోయే యువతకు, భావితరాలకు ఎలాంటి సంకేతాలను ఇస్తోంది? రాజకీయమంటే కేవలం దూషణలేననే తప్పుడు సంస్కృతిని మనం యువతకు అలవాటు చేస్తున్నాం.

### నైతిక విలువలకు పతనం

ప్రజాసేవ అనే పదం కనుమరుగై, అధికారం కోసం ఏమైనా చేయవచ్చనే ధోరణి సమాజానికి పెను ముప్పుగా మారుతోంది.

### సమస్యల గాలికి వెతకడం

ఈ రాజకీయ హడావుడిలో అసలైన ప్రజా సమస్యలు, నిరుద్యోగం, పేదరికం, అభివృద్ధి వెనుకడుగు వేస్తున్నాయి.


### మార్పు ఎప్పుడు? ఎవరి నుంచి?

సమాజంలో ఏ మార్పునైతే చూడాలనుకుంటున్నవో ఆ మార్పు నీలోనే మొదలు కావాలి" అంటారు మహాత్మా గాంధీ.
కానీ, నేటి రాజకీయాల్లో మాత్రం మార్పు కేవలం మాటలకే పరిమితమైంది. నేతల్లో, పార్టీల ఆలోచనా విధానంలో ఈ విష సంస్కృతి ఎప్పుడు మారుతుంది? ప్రజలు ఎప్పుడైతే కుల, మత, పార్టీలకై మించి అభివృద్ధిని, నైతికతను కోరుకుంటారో, అప్పుడే నిజమైన రాజకీయ మార్పు వస్తుంది. కేవలం గెలుపు ఓటముల లెక్కలే కాకుండా, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రజాసేవ రాజకీయాలకు ఎప్పుడూ తెరలేస్తుంది? ఆ సుదినం కోసం ప్రతి పౌరుడూ ఎదురుచూస్తూనే ఉన్నాడు. ఈ దుస్థితిని మార్చడానికి యువత రాజకీయాల్లోకి రావాలనే అభిప్రాయం డిమాండ్ , చట్టం కావాల్సిందే.

**- గడ్డం సంతోష్ రాజ్**
**స్పెషల్ కరస్పాండెంట్ విజన్ ఆంధ్ర**

# అనుమతి ఒక సర్వే నంబర్‌లో.. నిర్మాణం మరో సర్వే నంబర్‌లోనా?

- సైట్ విజిట్ చేయకుండానే భవన నిర్మాణ అనుమతులిచ్చారా?
- 309313, 316 సర్వే నంబర్లకు అనుమతి.. 329లో నిర్మాణమంటూ ఫిర్యాదు
- ప్రభుత్వ భూమి అంశంపై రెవెన్యూ రికార్డుల పరిశీలనకు డిమాండ్
- కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, సీఎంసీ, జోనల్ కార్యాలయాలకు ఫిర్యాదు





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (విజన్ ఆంధ్ర): అనుమతి పొందిన సర్వే నంబర్లలోనే నిర్మాణం జరుగుతోందా? లేక ఒక సర్వే నంబర్లలో భవన నిర్మాణ అనుమతులు తీసుకుని.. వాస్తవంగా మరో సర్వే నంబర్‌లో నిర్మాణం చేపడుతున్నారా? భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేసే ముందు అధికారులు క్షేత్రస్థాయిలో సైట్ విజిట్ చేశారా? అన్న ప్రశ్నలు గాజులరామారం సర్కిల్ పరిధిలోని ఓ నిర్మాణ వ్యవహారంపై అందిన ఫిర్యాదుతో తెరపైకి వచ్చాయి. ఫిర్యాదుదారు పేర్కొన్న వివరాల ప్రకారం.. సర్వే నంబర్లు 309 నుంచి 313, 316 వరకు అనుమతులు పొందినట్లు చూపిస్తూ.. ప్రస్తుతం సర్వే నంబర్ 329లో నిర్మాణం జరుగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సర్వే నంబర్ 329కు సంబంధించి ప్రభుత్వ భూమి అంశం కూడా ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. మరోవైపు, ఈ భవన నిర్మాణ అనుమతులు స్థానిక ప్రజల చేత ఎన్నికైన తాజా మాజీ ప్రజాప్రతినిధి భార్య పేరుతో ఉన్నట్లు ఫిర్యాదుదారు పేర్కొన్న నేపథ్యంలో, ఈ వ్యవహారంపై అధికారుల సమగ్ర విచారణకు ప్రాధాన్యం ఏర్పడింది. అయితే అనుమతులు, యాజమాన్య వివరాలు, నిర్మాణ స్థలం, రెవెన్యూ రికార్డులపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. ఈ వ్యవహారంపై సోమవారం జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో కార్యాలయాలతో పాటు గాజులరామారం సర్కిల్, కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయాల్లో ఫిర్యాదు అందించినట్లు సమాచారం. గతంలో సమర్పించిన ఫిర్యాదులోని అంశాలను కూడా తాజా ఫిర్యాదు ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

### అనుమతుల్లో 309313, 316.. నిర్మాణం 329లోనా?

ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. సేల్ డీడ్ నంబర్ 28808/2019 ఆధారంగా సర్వే నంబర్లు 309 నుంచి 313, 316 వరకు పేర్కొంటూ భవన నిర్మాణ అనుమతికి దరఖాస్తు చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి 038471/+ఎవీజ/11064/xూాదీూ//జ57/2026 ఫైల్ నంబర్‌తో స్టిల్ట్ ప్లస్ మూడు అంతస్తుల నిర్మాణానికి ప్రొవిజనల్ బిల్డింగ్ పర్మిట్ జారీ అయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న ప్రదేశం సర్వే నంబర్ 329లో ఉన్నట్లు ఫిర్యాదుదారు ఆరోపించారు. దీంతో అనుమతి పొందిన భూమి, నిర్మాణం జరుగుతున్నట్లు పేర్కొన్న భూమి ఒకటేనా? వేరేనా? అన్నది ఇప్పుడు అధికారుల పరిశీలనలో తేలాల్సి ఉంది.

### కార్పొరేటర్ భార్య పేరుతో అనుమతులా?

ఈ భవన నిర్మాణ అనుమతులు ప్రజల చేత ఎన్నికైన స్థానిక మాజీ కార్పొరేటర్ భార్య పేరుతో ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొనడం ఈ వ్యవహారంలో మరో అంశంగా మారింది. ప్రజాప్రతినిధికి సంబంధించిన కుటుంబ సభ్యుల పేరుతో భవన నిర్మాణ అనుమతులు ఉన్నాయన్న అంశం నేపథ్యంలో, అనుమతులు ఏ భూమికి మంజూరయ్యాయి? దరఖాస్తుతో సమర్పించిన పత్రాలు ఏమిటి? సేల్ డీడ్‌లో పేర్కొన్న సర్వే నంబర్లు, రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి స్థలం ఒకటేనా? నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపిస్తున్న సర్వే నంబర్ 329కు ఆ అనుమతులు వర్తిస్తాయా? అనే అంశాలను సంబంధిత అధికారులు స్పష్టంచేయాల్సి ఉంది. అయితే కేవలం ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ఆధారంగా ఎలాంటి అక్రమం జరిగిందని



నిర్ధారించలేమని, సంబంధిత రికార్డులుస్థల పరిశీలన అనంతరం వాస్తవాలు తేలాల్సి ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

### సైట్ విజిట్ చేశారా?

భవన నిర్మాణ అనుమతి జారీకి ముందు సంబంధిత అధికారులు స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారా? పరిశీలించి ఉంటే ఏ సర్వే నంబర్‌ను గుర్తించారు? స్థల పరిశీలన నివేదికలో ఏ వివరాలు నమోదు చేశారు? అనుమతి దరఖాస్తులో పేర్కొన్న సర్వే నంబర్లను వాస్తవ స్థల పరిస్థితులతో సరిపోల్చారా? అన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అనుమతులు ఒక సర్వే నంబర్లకు, నిర్మాణం మరో సర్వే నంబర్‌లో జరుగుతోందన్న ఫిర్యాదు నేపథ్యంలో సైట్ విజిట్ నివేదిక, సంబంధిత టౌన్ ప్లానింగ్, రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

### ప్రభుత్వ భూమి అంశంపైనా ఫిర్యాదు

సర్వే నంబర్ 329లో 255 ఎకరాల 28 గుంటల విస్తీర్ణం ఉన్నట్లు, భూమి స్వభావం ప్రభుత్వ భూమిగా నమోదై ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే 2.21 ఎకరాల అదనపు విస్తీర్ణం ఆర్ఎస్ఆర్ వేరియేషన్‌లో నమోదైందని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ వివరాలు అధికారిక రెవెన్యూ రికార్డులతో సరిపోతున్నాయా? సర్వే నంబర్ 329 భూమి ప్రస్తుత స్థితి ఏమిటి? దానికి సంబంధించిన పట్టాదారు/ప్రభుత్వ భూమి నమోదు వివరాలు ఏంటి? అన్నది తహసీల్దార్, రెవెన్యూ అధికారులు పరిశీలించాల్సి ఉంది.

### రికార్డులు.. స్థల పరిస్థితులు సరిపోతున్నాయా?

ఒకవైపు రెవెన్యూ రికార్డుల్లో సర్వే నంబర్ 329కు సంబంధించి ప్రభుత్వ భూమి అంశం ప్రస్తావనలో ఉండటం.. మరోవైపు భవన నిర్మాణ అనుమతుల్లో 309313, 316 సర్వే నంబర్లు పేర్కొనడం.. అదే ప్రాంతంలో 329 సర్వే నంబర్‌లో నిర్మాణం జరుగుతోందన్న ఫిర్యాదు రావడం వంటి అంశాలు ఇప్పుడు



అధికారుల ముందున్నాయి. అనుమతులు ఏ సర్వే నంబర్లకు మంజూరయ్యాయి? నిర్మాణం వాస్తవంగా ఏ సర్వే నంబర్‌లో జరుగుతోంది? రెండూ ఒకటేనా? సైట్ విజిట్ ఎప్పుడు జరిగింది? అన్న ప్రశ్నలకు అధికారిక సమాధానం రావాల్సి ఉంది.

### విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి..

కలెక్టర్, ఆర్డీవో, ఎమ్మార్వో, టౌన్ ప్లానింగ్ అధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయి సర్వే చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని ఫిర్యాదుదారు కోరుతున్నారు. ప్రత్యేకంగా సేల్ డీడ్, భవన నిర్మాణ అనుమతి, రెవెన్యూ రికార్డులు, సర్వే స్కెచ్, సైట్ విజిట్ నివేదిక, నిర్మాణ స్థలం తదితర అంశాలను పరస్పరం సరిపోల్చితేనే అనుమతులునిర్మాణ స్థలం మధ్య ఏమైనా వ్యత్యాసం ఉందా? అన్నది స్పష్టమవుతుందని స్థానికులు చెబుతున్నారు. ప్రజాప్రతినిధి కుటుంబ సభ్యుల పేరుతో అనుమతులు ఉన్నాయన్న అంశం కూడా ఫిర్యాదులో ప్రస్తావనకు వచ్చినందున, వ్యక్తుల హోదా లేదా సంబంధాలను పక్కనపెట్టి రికార్డుల ఆధారంగా నిష్పాక్షిక విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఫిర్యాదులో చేసిన ఆరోపణలు వాస్తవమా? రికార్డుల మధ్య తలెత్తిన వ్యత్యాసమా? లేక సర్వే/అనుమతుల విషయంలో అపోహలా? అన్నది సంబంధిత శాఖల సమగ్ర విచారణ, క్షేత్రస్థాయి పరిశీలనతోనే తేలనుంది. ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఫిర్యాదు అందిన నేపథ్యంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సి ఉంది.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. RNI.NO.70731/1999 EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.